సమగ్ర సమాచార పత్రిక
www.mudranews.in

# ముద్ర

హైదరాబాద్
బుధవారం, 20.05.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 208
పేజీలు: 08 వెల: రూ. 5

## చెత్త నుంచి సంపద

### సృష్టించేందుకు తెలంగాణ అడుగులు




- స్వచ్ఛ భారత్ సమావేశంలో తెలంగాణ మోడల్‌పై భట్టి వివరణ
- సుస్థిర పట్టణాభివృద్ధికి తెలంగాణ ప్రత్యేక కార్యాచరణ
- "వార్ ఆన్ వేస్ట్ – వేస్ట్ టు వెల్త్"

03

## ఆయోమయంలో హైదరాబాద్

### ఎటు చూసినా పద్మవ్యూహమే

- అటు ఉప్పల్.. ఇటు గచ్చిబౌలి
- మధ్యలో కేబీఆర్ పార్కు..
- నగరమంతా నరకమే
- ప్రణాళిక లేని పనులతో ఆగమాగం



**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
హైదరాబాద్ నగరం ప్రస్తుతం ఒక భారీ నిర్మాణ ప్రాంగణంలా మారిపోయింది. ఎటు చూసినా తవ్వకాలు, ఫ్లైఓవర్లు, అండర్ పాసుల పనులతో ట్రాఫిక్ నరకం కనిపిస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్ నుంచి మొదలుకొని నగరం నడిబొడ్డున ఉన్న కేబీఆర్ పార్క్ వరకు ప్రతిచోటా ఒకేసారి పనులు ప్రారంభించడంతో సమస్యలే కనిపిస్తున్నాయి. కొన్ని వారాలుగా నగరంలోని ప్రధాన కూడళ్లలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. ముఖ్యంగా గచ్చిబౌలి, జూబ్లీహిల్స్, ఉప్పల్ వంటి ప్రాంతాల్లో ప్రయాణం అంటేనే వాహనదారులు వణికిపోతున్నారు. ప్రభుత్వం ఒకేసారి డజనుకు పైగా ప్రాజెక్టులను ప్రారంభించడం, సరైన ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయకపోవడం వల్ల నగరవాసులకు చుక్కలు కనిపిస్తున్నాయి. అధికారులు తమ వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలన్న తొందరలో సామాన్యుల సౌకర్యాన్ని విస్మరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**గచ్చిబౌలిలో గందరగోళం - IIIT జంక్షన్ ప్యాక్!**

నగరానికి గుండెకాయ వంటి గచ్చిబౌలి ఐఐఐటీ జంక్షన్ వద్ద మల్టీ లెవల్ ఫ్లైఓవర్, అండర్ పాస్ పనులు ఏప్రిల్ నుంచి ఊపందుకున్నాయి. ఈ పనుల కారణంగా దాదాపు ఏడాది పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు ప్రకటించారు. దీనివల్ల గచ్చిబౌలి స్టేడియం నుంచి విప్రో జంక్షన్ వరకు వెళ్లే దారిలో నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఐటీ ఉద్యోగులు ఆఫీసులకు చేరుకోవాలంటే అదనంగా గంట సమయం కేటాయించాల్సి వస్తోంది. ప్రత్యామ్నాయంగా సూచించిన నానక్రామ్‌గూడ, గోపనపల్లి మార్గాలు కూడా ఇరుగ్గా ఉండటంతో అక్కడ పరిస్థితి దారుణంగా మారింది.

**కేబీఆర్ పార్క్ వద్ద బ్రేక్ – సుప్రీంకోర్టు జోక్యం**

నగరం మధ్యలో ఉన్న ఏకైక గ్రీన్ లంగ్ కేబీఆర్ పార్క్ చుట్టూ ఆరు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అయితే, దీని కోసం వందలాది చెట్లను నరకడాన్ని పర్యావరణ ప్రేమికులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిపై విచారించిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎకో సెన్సిటివ్ జోన్‌లో చెట్ల నరికివేతను తక్షణమే ఆపాలని స్టే ఇచ్చింది. దీనివల్ల ఇక్కడ పనులు తాత్కాలికంగా నిలిచిపోయినప్పటికీ, అప్పటికే మిగతా 02లో

## పాలమూరుపై స్పెషల్ ఫోకస్

### భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం ఆదేశం



- పాలమూరు - రంగారెడ్డి భూసేకరణ పూర్తి
- సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్ష..
- పెండింగ్ బిల్లులకు గ్రీన్ సిగ్నల్
- రైతాంగ సంక్షేమమే లక్ష్యం..
- మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ భేటీ..
- ఉమ్మడి మహబూబ్‌నగర్ అభివృద్ధిపై కీలక చర్చలు

**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి:**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వంశీ కృష్ణ, రాజేష్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి,నారాయణ పేట మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం, శివకుమార్ రెడ్డి లతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.
పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి మిగతా 02లో



## సాగులో లేని సర్కారు భూమి

### రేవంత్ ప్రభుత్వం అసైన్డ్ వ్యూహం

- 25 వేల ఎకరాల స్వాధీనానికి ప్లాన్?
- దశల వారీగా నోటీసులు
- పారిశ్రామిక అవసరాల కోసం వినియోగించే ఛాన్స్
- ప్రతిఫలంగా రైతులకు డెవలప్ మెంట్ ప్లాట్లు
- మొదలైన భూ బదిలీ

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
రాష్ట్రంలో అసైన్డ్ భూములపై ప్రభుత్వం బిగ్ స్కెచ్ వేస్తోంది. గతంలో పంపిణీ చేసిన వేలాది ఎకరాల్లో సాగులేకుండా పడావుగా ఉన్నట్లు తేలింది. ఇటీవల వ్యవసాయ, రెవెన్యూ శాఖల పంటల క్షేత్రస్థాయి సర్వేలో ఈ విషయం తేలినట్లు సమాచారం. ప్రభుత్వం పేద రైతులకు పంపిణీ చేసిన అసైన్డ్ భూమి సాగు చేయకుండా ఉంచినట్లు గుర్తించారు. దీంతో రాష్ట్రంలో అసైన్డ్ భూ ములను స్వాధీనం చేసుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సాగులో లేని సుమారు 25 వేల ఎకరాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపడుతోంది. రాష్ట్ర ప్రజలు, పారిశ్రామిక అవసరాల కోసం ఈ అసైన్డ్ భూములను సేకరించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇక దశల వారీగా ఈ అసైన్డ్ భూముల సేకరణ ప్రక్రియ చేపట్టనుండగా.. ఇప్పటికే చర్యలు చేపట్టారు.

**సాగు లేదు.. అదే కారణం**

తెలంగాణ పారిశ్రామిక, ప్రజా అవసరాల కోసం రాష్ట్రంలో సాగులో లేని సుమారు 25 వేల ఎకరాల అసైన్డ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. మరీ ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఈ అసైన్డ్ భూములను విడతల వారీగా స్వాధీనం చేసుకోనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇప్పటికే సుమారు 5 వేల ఎకరాల అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకునే ప్రక్రియను మొదలుపెట్టగా.. అందులో దాదాపు 3 వేల ఎకరాలను మిగతా 02లో

## నిరుద్యోగులకు భారీ ఊరట

### ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి పెంపు

### సీఎం రేవంత్ కీలక నిర్ణయం




- పదేళ్ల సడలింపుతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు
- ఓసీ అభ్యర్థులకు ఇక 44 ఏళ్ల వరకు అవకాశం
- నోటిఫికేషన్ల ఆలస్యంతో వయసు దాటిన వారికి ఊరట
- ఒక ఏడాది పాటు మాత్రమే అమల్లో ఉండనున్న కొత్త జీవో

02

## మత్స్యకారుడి ఇంట్లో చంద్రబాబు భోజనం

### స్వయంగా చేపలు కొని, వండించుకున్న సీఎం! తుమ్మలపెంటలో ఆత్మీయత..

- చేపల మార్కెట్ నుంచి నేరుగా మత్స్యకారుడి ఇంటికి
- కుటుంబ సభ్యుడిలా కింద కూర్చుని భోజనం

02



## ఆరోగ్య రక్ష..



- ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షనర్లకు ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్
- ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం

02

## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

### రూ.1.10 కోట్ల నగదు, కేజీ బంగారం స్వాధీనం

- హైదరాబాద్ వాటర్ బోర్డ్ జీఎం ఎస్ఎల్ కుమార్ ఇళ్లపై దాడులు
- నగదుతో పాటు కేజీ బంగారం, ఆస్తి పత్రాల స్వాధీనం
- హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 8 చోట్ల ఏకకాలంలో సోదాలు
- మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చని అంచనా
- కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న ఏసీబీ అధికారులు

03


## నిప్పుల కొలిమి

- రాష్ట్రంలో ఎండ తీవ్రతతో జనజీవనం ఉక్కిరిబిక్కిరి
- కొరుట్లలో అత్యధికంగా 45.9 డిగ్రీలు



**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. భానుడు ప్రతాపానికి జనజీవనం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంగళవారం ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జగిత్యాల జిల్లా కొరుట్లలో అత్యధికంగా 45.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదై రాష్ట్రంలోనే అత్యంత వేడి ప్రాంతంగా నిలిచింది. నల్గొండ జిల్లా కట్టంగూర్, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్, సిద్దిపేట జిల్లా కోహెడలలో 45.8 డిగ్రీల సెల్సియస్ చొప్పున ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. మంచిర్యాల జిల్లా దండేపల్లి, పెద్దపల్లి జిల్లా ఎలిగేడులలో 45.7 డిగ్రీలుగా నమోదైంది. మిగతా 02లో

ఇదీ AI ముద్ర



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
బుధవారం 20.05.2026
www.mudranews.in | @mudranews



## శరీరంలో వేడి తగ్గేందుకు తినాల్సిన పండ్లు



వేసవిలో రోజూ పుచ్చకాయ, కీరదోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు తింటే శరీరం చల్లగా ఉంటుంది.డీహైడ్రేషన్ తగ్గి శరీరానికి తక్షణ శక్తి కూడా అందుతుంది.

### ఆయోమయంలో
# హైదరాబాద్



(మొదటి పేజీ తరువాయి)
చేసిన తవ్వకాల వల్ల ట్రాఫిక్ సమస్య మరింత జటిలమైంది. పర్యావరణం, అభివృద్ధి మధ్య సమతుల్యత దెబ్బతినడం వల్లే ఈ అస్తవ్యస్త పరిస్థితి నెలకొందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**ఉప్పల్ నుంచి ఆరంభం**
మరోవైపు నగరానికి తూర్పు ద్వారమైన ఉప్పల్‌లో కూడా పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. ఫ్లై ఓవర్ పనుల నిమిత్తం నేటి నుంచే అక్కడ ట్రాఫిక్ ఆంక్షలు కఠినతరం చేశారు. వరంగల్ వైపు నుంచి వచ్చే వాహనాలను మళ్లించడంతో ఇటు ఎల్బీనగర్, అటు నాచారం వైపు ఉన్న రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. పశ్చిమ వైపు గచ్చిబౌలి, తూర్పు వైపు ఉప్పల్.. ఇలా రెండు వైపులా ఒకేసారి రోడ్లను మూసివేయడం అధికారుల ప్లానింగ్ లోపానికి నిదర్శనమని నగరవాసులు మండిపడుతున్నారు. నిర్మాణ పనులు ప్రారంభించే ముందు ట్రాఫిక్ మళ్లింపు కోసం ప్రత్యామ్నాయ రోడ్లను అభివృద్ధి చేయాలి. కానీ హైదరాబాద్‌లో రోడ్డు సగం తవ్విన తర్వాత గానీ ట్రాఫిక్ డైవర్షన్ల గురించి ఆలోచించడం లేదు. డ్రైనేజీ పైపులు, మెట్రో పిల్లర్లు, ఫ్లైఓవర్లు.. ఇలా అన్ని పనులు ఒకేసారి మొదలుపెట్టడం వల్ల జంక్షన్ల వద్ద గందరగోళం నెలకొంటోంది. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ఈ తవ్వకాలు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. గుంతలు పడిన రోడ్లు, అసంపూర్తి పనులు వర్షపు నీటితో నిండితే పరిస్థితి ఊహాకందనిదిలా ఉంటుందని వాహనదారులు భయపడుతున్నారు.

**నిర్లక్ష్యమా? సమన్వయ లోపమా?**
జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ , వాటర్ బోర్డు అధికారుల మధ్య సరైన సమన్వయం లేకపోవడమే ఈ సమస్యకు మూల కారణమని స్పష్టమవుతోంది. అభివృద్ధి వద్దు అని మేము అనడం లేదు, కానీ ఒక పద్ధతి ప్రకారం పనులు చేయాలి. నగరం మొత్తాన్ని ఒకేసారి తవ్వేస్తే మేము ఎటు వెళ్లాలి అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తాత్కాలిక ప్రాతిపదికన అయినా సరే ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నగరవాసులు కోరుకుంటున్నారు.

### పాలమూరు ప్రాజెక్టులపై
# సీఎం ఫోకస్..



(మొదటి పేజీ తరువాయి)
చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే జిల్లాలోని ఇతర పెండింగ్ ప్రాజెక్టుల భూసేకరణను కూడా వేగవంతం చేయాలన్నారు. భూసేకరణ నిధుల విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూస్తామని, పెండింగ్ బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టుల పురోగతిని జిల్లా మంత్రులు, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల్లో వేగం పెంచాలన్నారు. పాలమూరు జిల్లా సస్య శ్యామలం కావడానికి, రైతాంగ సంక్షేమం కోసం ఇంతటి ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని కోరారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలయినంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలన్నారు.
జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యే జిల్లాలోని ఇతర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారు. జిల్లాలో సమస్యల పరిష్కారం, పనుల్లో పురోగతిపై మంత్రుల ఆధ్వర్యంలో తరచూ తనను కలవాలని సీఎం కోరారు. అందరం కలిసి పాలమూరు జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు కంకణం కట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ పనులు పూర్తి అవుతే జిల్లాలో సాగునీరు పుష్కలంగా దొరుకుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టు లన్నీ తన హయాంలో పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# సాగులో లేని సర్కారు భూమి

(మొదటి పేజీ తరువాయి)
పారిశ్రామిక అభివృద్ధికి తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)కి అప్పగించారు. సాగు కోసం పంపిణీ చేసిన భూమిలో సాగు లేకపోవడం అనే ప్రధాన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. టీజీఐఐసీతోపాటు.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), రైల్వే శాఖ సహా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు మౌలిక వసతుల కోసం, ఇతర ప్రజా అవసరాల కోసం భూములు కేటాయించాలని రెవెన్యూ శాఖను ఆయా సంస్థలు కోరినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. హైదరాబాద్ చుట్టు పక్కల పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసేందుకు టీజీఐఐసీ సంస్థ ఒక్కటే దాదాపు 10 వేల ఎకరాల భూమి కావాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. ఎంకేపల్లిలో సుమారు 100 ఎకరాలను గోశాల కోసం కేటాయించగా.. పెద్దమంగళారం ప్రాంతంలో 300 ఎకరాలు..సీతారాంపురం, దామరపల్లి, పెద్దవీడు ప్రాంతాల్లో మరో 500 ఎకరాలను స్వాధీనం చేసుకున్న అధికారులు టీజీఐఐసీకి అప్పగించారు.

**ఎందుకు మరి..?**
రంగారెడ్డి జిల్లా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. భూమిలేని రైతులకు సుమారు 1.40 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కొన్ని దశాబ్దాల క్రితమే కేటాయించారు. అయితే.. హైదరాబాద్ సమీప ప్రాంతాలు, పట్టణ పరిసరాల్లో ఉన్న దాదాపు 25 వేల ఎకరాల ఈ అసైన్డ్ భూములు వ్యవసాయ అవసరాలకు ఉపయోగించకుండా ప్రస్తుతం ఖాళీగా ఉన్నట్లు గుర్తించిన అధికారులు.. వాటిని తిరిగి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. భూమి లేని పేద రైతులు వ్యవసాయం చేసుకునేందుకు అసైన్డ్ భూములను కేవలం సాగు కోసం మాత్రమే కేటాయించారు. అయితే, కొందరు అసైన్డ్ పట్టాలు కలిగి ఉన్నవారు ఈ భూములను అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లకు విక్రయిస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అసైన్డ్ భూములను అమ్మడం, బదిలీ చేయడం చట్టపరంగా నిషేధం ఉంది. లబ్ధిదారుడు మరణిస్తే ఆ తర్వాతే అతని వారసులకు ఈ అసైన్డ్ భూములు బదిలీ అవుతాయి. తెలంగాణ అసైన్డ్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్) చట్టం–1977 ప్రకారం.. రూల్స్ అతిక్రమిస్తే ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఇప్పటివరకు సుమారు 3 వేల ఎకరాల అసైన్డ్ భూములు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించినట్లు తెలుస్తోంది.

**పలుమార్లు నోటీసులు**
రాష్ట్రంలో ఈ భూముల వ్యవహారంలో ప్రతిసారీ ఏదో ఒక విషయం వివాదంగా మారుతూనే ఉంది. అసైన్డ్ భూములకు సంబంధించి అక్రమ లావాదేవీలు బయటికి వచ్చినప్పుడల్లా సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఉదాహరణకు తుక్కుగూడలో 5 ప్రాంతాల్లో విస్తరించి ఉన్న 24 ఎకరాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. ఇదే తరహాలో మొయినాబాద్, శంకర్‌పల్లి, మహేశ్వరం, కందుకూరు మండలాలతో పాటు పెద్దవీడు, మద్దూరు, సోలిపేట్ వంటి గ్రామాల్లో కూడా నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. టెక్నికల్‌గా చూస్తే అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులు పరిహారానికి అర్హులు కారు. అయినప్పటికీ ల్యాండ్ పూలింగ్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రయోజనాలు కల్పిస్తోంది.

**రైతులకు ప్రతిఫలం..**
ఇక ఈ అసైన్డ్ భూములను అప్పగించే రైతులకు ప్రతీ ఎకరానికి సుమారు 800 చదరపు గజాల డెవలప్డ్ ప్లాట్లను ఇస్తున్నారు. బహిరంగ మార్కెట్ విలువ పరంగా చూస్తే ఇది అసలు భూమి కంటే ఎక్కువ విలువను కలిగి ఉంటుందని, ఈ ప్లాట్లను చట్టబద్ధంగా అమ్ముకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అయితే ఇందులో మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన కొందరు వ్యక్తులు కూడా అధికారుల నోటీసుల తర్వాత స్వచ్ఛందంగా భూములను అప్పగించేందుకు ముందుకు రావడం గమనార్హం. అలాంటివారిని ఆక్రమణదారులుగా పరిగణిస్తున్న అధికారులు భూసేకరణ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు దీర్ఘకాలిక న్యాయ వివాదాలను నివారించేందుకు వారికి సుమారు 300 చదరపు గజాల అభివృద్ధి చేసిన ప్లాట్లను అందిస్తున్నట్లు చెప్పారు.




# నిరుద్యోగులకు ఊరట

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ప్రత్యక్ష నియామకాల గరిష్ట వయోపరిమితిని మరో 10 ఏళ్లు పెంచుతూ జీవో నెం. 86 విడుదల చేసింది. దీంతో ఓపెన్ కేటగిరి (OC) అభ్యర్థుల వయోపరిమితి 34 నుంచి 44 ఏళ్లకు చేరింది, రిజర్వేషన్ వర్గాలకు దీనికి అదనంగా సడలింపు ఉంటుంది. ఏడాది పాటు వచ్చే గ్రూప్స్, సివిల్ తదితర సాధారణ నోటిఫికేషన్లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుందని, యూనిఫామ్ సర్వీసులకు ఇది వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఆరోగ్య రక్ష..



**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా ఎంప్లాయి హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించింది. ఫైనాన్స్ శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి.
భార్య, భర్త, పిల్లలు, ఆధారపడి న కుటుంబ సభ్యుల వివరాలు కూడా నమోదు చేయాలని స్పష్టం చేసింది. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల అమలుకు ఉపయోగపడనుంది. అన్ని శాఖల అధికారులు ఉద్యోగుల వివరాలను IFMIS–HR పోర్టల్‌లో ఈ నెల 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోపు సమాచారం నమోదు చేయని పక్షంలో భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాగా ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న వైద్య పథకాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం.
ఈ కొత్త హెల్త్ స్కీమ్‌తో ఉద్యోగులు, పెన్షనర్లు అత్యవసర వైద్య సేవలను సులభంగా పొందుతారని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# నిప్పుల కొలిమి

(మొదటి పేజీ తరువాయి)
ఇక ఆదిలాబాద్‌లోని మావల, కరీంనగర్‌లోని గంగాధర, నిజామాబాద్‌లోని భీమ్‌గల్, రాజన్న సిరిసిల్ల, కుమురం భీం ఆసిఫాబాద్‌లోని సిర్పూర్ ప్రాంతాల్లో భానుడి వేడి 45.6 డిగ్రీలుగా రికార్డైంది. హన్మకొండ ధర్మసాగర్, ఖమ్మం ఏనకూరు, సూర్యాపేట మట్టంపల్లి ప్రాంతాల్లో 44.8 డిగ్రీలు, మెదక్ నర్సాపూర్, మహబూబాబాద్ తొర్రూర్, యాదాద్రి అడ్డగూడూరులలో 44.5 డిగ్రీలు, వరంగల్‌లో 44.4, జనగామలో 44.3 డిగ్రీల సెల్సియస్ చొప్పున ఉష్ణోగ్రతలు నమోదై ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. కాగా రాష్ట్రంలో ఎండల తీవ్రత ఇక్కడితో ఆగేలా కనిపించడం లేదు. రాబోయే 3 నుంచి 4 రోజుల్లో ఈ తీవ్రమైన వడగాల్పులు మరింత ముదిరే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు ఇంకా పెరగొచ్చని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

# మత్స్యకారుడి ఇంట్లో సీఎం భోజనం

**ముద్ర, కావలి:** నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంటలో ఓ మత్స్యకార కుటుంబం ఇంట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భోజనం చేశారు. మార్కెట్‌లో స్వయంగా చేపలు కొనుగోలు చేసి...స్థానిక మత్స్యకారుని ఇంటికి వెళ్లి వండించుకుని తిన్నారు. కుటుంబ సభ్యుడిలా వారితో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో పర్యటించారు. కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం స్థానిక చేపల మార్కెట్‌ను సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు. అక్కడ ఉన్న మహిళా వ్యాపారుల నుంచి చేపలు కొనుగోలు చేశారు. మార్కెట్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రికి మత్స్యకారుడు తానంగారి బాబు, ఆయన కుమారుడు గిరి స్వాగతం పలికారు. సీఎం తమ మార్కెట్‌కు రావడం పట్ల మత్స్యకారులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు. మత్స్యకారుడు తానంగారి బాబుతో మాట్లాడిన ముఖ్యమంత్రి.. వారి జీవనోపాధి, చేపల వేట పరిస్థితులు, మార్కెట్‌లో చేపల విక్రయాలపై అడిగి తెలుసుకున్నారు.

**మత్స్యకారుడి ఇంట.. ముఖ్యమంత్రి భోజనం**
మార్కెట్‌లో సందర్శన అనంతరం స్థానిక మత్స్యకారుడు తానంగారి బాబు ఆహ్వానం మేరకు సీఎం వారి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ లో కొనుగోలు చేసిన చేపలు తీసుకుని వెళ్లారు. తానంగారి బాబు సతీమణి వెంకమ్మ ముఖ్యమంత్రి తెచ్చిన చేపలను తమ ఇంట్లో వండారు. వెంకమ్మ చేపల పులుసు పెట్టే సమయంలో సీఎం చంద్రబాబు అక్కడే ఉండి కూర వండే విధానాన్ని పరిశీలించారు. సరదాగా కొద్దిసేపు గరిటె తిప్పారు. ఇటీవల బిడ్డకు జన్మనిచ్చిన వెంకమ్మ కుమార్తెతో మాట్లాడి తల్లీబిడ్డ బాగోగుల గురించి ఆరా తీశారు. వెంకమ్మ చేపల కూర సిద్ధం చేయడంతో వారి ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ఈ సందర్భంగా సీఎం స్వయంగా తన చేతులతో వారికి చేపల పులుసును వడ్డించారు. అనంతరం వారితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రూప్ ఫోటో దిగారు. తమఇంటికి వచ్చిన ముఖ్యమంత్రికి తానంగారి బాబు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

### ఆఫ్ఘనిస్తాన్ తో టెస్ట్, వన్డే సిరీస్..
# టీమిండియా జట్లు ఇవే..

**ముద్ర డెస్క్:**
ఐపీఎల్ ముగిసిన తర్వాత.. టీమిండియా క్రికెటర్లకు కొద్ది రోజులు విశ్రాంతి లభిస్తుంది. ఆ తర్వాత వారు అంతర్జాతీయ క్రికెట్ లోకి దిగుతారు. ఈనెల 31న ఐపీఎల్ ఫైనల్ జరుగుతుంది. ఆ తర్వాత వచ్చే నెల 6 నుంచి ఆఫ్ఘనిస్తాన్ జట్టుతో టీమిండియా ఒక టెస్ట్, 3 వన్డేల సిరీస్ ఆడుతుంది. మన దేశం వేదికగా ఈ సిరీస్ నిర్వహిస్తారు. ఈ సీరియస్ కోసం మేనేజ్మెంట్ జటను ప్రకటించింది.
ఈ సిరీస్ లో హర్ష్ దుబే, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్ తొలిసారిగా జట్టులో అవకాశాన్ని సాధించారు. టెస్ట్ మ్యాచ్లో టీమ్ ఇండియాకు గిల్ నాయకత్వం వహిస్తాడు. ఇతడితో పాటు జైస్వాల్ ఆడతాడు.. కేఎల్ రాహుల్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. సాయి సుదర్శన్, రిషబ్ పంత్, దేవదత్ పడికల్, వాషింగ్టన్ సుందర్, మహమ్మద్ సిరాజ్, కులదీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, మానవ సుతార్, ప్రసిద్ధి కృష్ణ, బ్రార్, జూరెల్, హర్ష్ దుబే చూడు సంపాదించుకున్నారు. 3 వన్డేలు ఆడే జట్టు కోసం టీం ఇండియాకు గిల్ నాయకత్వం వహిస్తున్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, అయ్యర్, రాహుల్, హర్ష్ దుబే, ప్రిన్స్ యాదవ్, ఇషాన్ కిషన్, అర్ష్ దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కులదీప్ యాదవ్, ప్రసిద్ధి కృష్ణ వంటి వారు చోటు సంపాదించుకున్నారు.
తొలి టెస్ట్ జూన్ 6 నుంచి 10 వరకు చండీగఢ్ వేదికగా జరుగుతుంది.
తొలి వన్డే జూన్ 14న ధర్మశాల, రెండవ వన్డే జూన్ 17న లక్నో, మూడో వన్డే జూన్ 20న చెన్నైలో జరుగుతుంది.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
బుధవారం 20.05.2026
www.mudranews.in | @mudranews



### శరీరంలో వేడి తగ్గేందుకు

తినాల్సిన పండ్లు
కీరదోసకాయ, సొరకాయ వంటి కూరగాయలు బాడీలో వేడిని తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. వేసవిలో వీటిని సలాడ్ లేదా కూర రూపంలో తీసుకోవడం మంచిది.



# ఏసీబీ వలలో జలమండలి అవినీతి తిమింగలం

- రూ.1.10 కోట్ల నగదు, కేజీ బంగారం స్వాధీనం
- హైదరాబాద్ వాటర్ బోర్డ్ జీఎం ఎస్.ఎల్. కుమార్ ఇళ్లపై ఏసీబీ దాడులు
- హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 8 చోట్ల ఏకకాలంలో సోదాలు
- రూ.1.10 కోట్ల నగదు, కేజీ బంగారం, ఆస్తి పత్రాల స్వాధీనం
- మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చని అంచనా
- కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న ఏసీబీ అధికారులు



**ముద్ర, డెస్క్:** హైదరాబాద్‌లోని మెట్రో వాటర్ సప్లై అండ్ మురుగునీటి పారుదల బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ)లో భారీ అవినీతి బట్టబయలైంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న పక్కా ఆరోపణలతో వాటర్ బోర్డ్ రెడ్ హిల్స్ విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) ఎస్.ఎల్. కుమార్‌కు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలపై మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు లభించడంతో అధికారులు సైతం విస్తుపోయారు.ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. ఈ రోజు ఉదయం ప్రారంభమైన ఈ తనిఖీల్లో సుమారు రూ.1.10కోట్లకు పైగా నగదు, కేజీ బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పలు కీలకమైన ఆస్తి పత్రాలను కూడా సీజ్ చేశారు. హైదరాబాద్ మల్లాపూర్‌లోని కుమార్ నివాసంలో నగదును లెక్కించి, బంగారు ఆభరణాలను సీల్ చేశారు. ఏసీబీ ప్రాథమిక అంచనా ప్రకారం కుమార్ ఆస్తుల విలువ మార్కెట్‌లో సుమారు రూ.వంద కోట్ల వరకు ఉండవచ్చని అనుమానిస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీలలో మూడు ఫ్లాట్లు, ఆరు ఓపెన్ ప్లాట్లు, నిజామాబాద్ జిల్లాలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. దీంతో పాటు కొన్ని కార్లు కూడా ఆయన పేరు మీద ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం ఎస్.ఎల్. కుమార్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఈ ఆస్తుల వెనుక ఉన్న ఆదాయ వనరులపై లోతుగా ప్రశ్నిస్తున్నారు. ఆయనకు సంబంధించిన బ్యాంకు లాకర్లను కూడా తెరిచి తనిఖీ చేయనున్నారు. గతేడాది డిసెంబర్‌లో రవాణా శాఖకు చెందిన డిప్యూటీ కమిషనర్ మూడ్ కిషన్ కేసులో ఏసీబీ రూ.వంద కోట్లకు పైగా అక్రమాస్తులను కనుగొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు వాటర్ బోర్డ్ అధికారి వద్ద అదే స్థాయిలో ఆస్తులు బయటపడటం తెలంగాణలో పెద్ద ఎత్తున కలకలం రేపుతోంది. ఇంకా కొనసాగుతున్న ఈ సోదాలపై పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు సాయంత్రం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## చెత్త నుంచి సంపద దిశగా..

**స్వచ్ఛ భారత్ సమావేశంలో తెలంగాణ మోడల్ పై ఉప ముఖ్యమంత్రి భట్టి వివరణ**
**సుస్థిర పట్టణాభివృద్ధికి తెలంగాణ ప్రత్యేక కార్యాచరణ**




**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ, సుస్థిర పట్టణాభివృద్ధి దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. న్యూఢిల్లీలో జరిగిన "స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్ 2.0" జాతీయ సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను వివరించారు.తెలంగాణ విజన్–2047 లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వం "వార్ ఆన్ వేస్ట్ – వేస్ట్ టు వెల్త్" దృక్పథంతో పనిచేస్తోందని ఆయన తెలిపారు. 4–వే సోర్స్ సెగ్రిగేషన్, ఎలక్ట్రిక్ స్వచ్ఛ ఆటోలు, వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్, పాత డంప్ యార్డుల శాస్త్రీయ శుద్ధి వంటి చర్యల ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ లోని జవహర్ నగర్ డంప్ యార్డ్, ఆటోనగర్ డంప్ సైట్ లను అభివృద్ధి కేంద్రాలుగా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ అభివృద్ధి ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని భట్టి విక్రమార్క విశ్వాసం వ్యక్తం చేశారు.

### పాలమూరు ప్రాజెక్టుల గురించి

## మాట్లాడే హక్కు మీకు లేదు


**రూ. లక్ష కోట్ల ప్రాజెక్టుకు రూ. .25 వేల కోట్లు ఖర్చు చేశారు**
**రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**




**ముద్ర, తెలంగాణ బ్యూరో :** బీఆర్ఎస్ నేతలకు పాలమూరు ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 2015లో అప్పటి సీఎం కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని... రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారని గుర్తు చేశారు. రూ. లక్ష కోట్ల ప్రాజెక్టును పదేళ్లలో రూ.25 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెడితే 90 శాతం ఎలా పూర్తి అయినట్లు అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు తర్వాత మొదలుపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లు ఖర్చు చేసి ఎలా పూర్తి చేశారని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టులపై గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. గట్టు, కల్వకుర్తి, జూరాల, కోయిల్ సాగర్, భీమా అన్ని ప్రాజెక్టుల విషయంలో పక్షపాతం చూపారని మంత్రి మండిపడ్డారు. కల్వకుర్తి పంపులు బాగు చేయలేకపోయారన్నారు. పాలమూరు ప్రాజెక్టు నీటి కేటాయింపులు సాధించలేకపోయారని తెలిపారు. కృష్ణా నీటిని పదేళ్లు ఏపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. గద్వాల్‌లోని ర్యాలంపాడు రిజర్వాయర్‌ను పదేళ్లలో రిస్టోర్ చేయలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుల విషయంలో సీఎం రేవంత్ రెడ్డితో స్వయంగా ఎమ్మెల్యేలు, మంత్రులు కలిసి చర్చించామని చెప్పారు. సీఎం కూడా పాలమూరు వాసి కాబట్టి.. ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కల్వకుర్తి కింద చేపట్టనున్న గొల్లపల్లి రిజర్వాయర్‌ను చేపట్టవద్దని బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు.

## డేంజర్ బెల్స్ మోగిస్తున్న ఏఐ..

**ఈ ఉద్యోగాలు కాలగర్భంలో కలిసిపోయినట్టే..**



**ముద్ర, డెస్క్ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ఆర్థిక మాంద్యం.. ఇంకా అనేక రకాల పరిణామాలు ప్రపంచ జాబ్ మార్కెట్ మొత్తాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకునేందుకు అన్ని ఐటీ కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో అన్ని రంగాలలో ఉన్న ఉద్యోగులను పక్కన పెడుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగాల తొలగింపు ప్రక్రియ నిరాటంకంగా సాగిపోతోంది. భారీ స్థాయిలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. ఏడాదికి కోట్లల్లో ప్యాకేజీలు తీసుకునే వారు కూడా భయపడిపోతున్నారు. జాబ్ గ్యారంటీ లేక దినదిన గండంగా జీవితాన్ని సాగిస్తున్నారు. అయితే మైక్రోసాఫ్ట్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ చీఫ్ సులేమాన్ హెచ్చరికలు ఇప్పుడు ఐటి ఇండస్ట్రీని మరింత భయపెడుతున్నాయి. సులేమాన్ చెప్పిన మాటల ప్రకారం వచ్చే 12 నుంచి 18 నెలల్లో వైట్ కాలర్ విభాగంలో చాలావరకు ఉద్యోగాలు కాలగర్భంలో కలిసిపోతాయని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా అకౌంటింగ్, లీగల్ వర్క్, ప్రాజెక్టు మేనేజ్మెంట్, మార్కెటింగ్ వంటి రంగాలలో పనిచేసే వారంతా ఉద్యోగాలు కోల్పోతారని తెలుస్తోంది. కంప్యూటర్ల ముందు కూర్చొని చేసే ఉద్యోగాలు మొత్తం ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ద్వారా భర్తీ అవుతాయని సులేమాన్ హెచ్చరిస్తున్నారు. మనుషుల స్థాయిని ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అందుకుంటున్న నేపథ్యంలో కంపెనీలు ఈ నిర్ణయాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. మార్కెటింగ్, అకౌంటింగ్, ప్రాజెక్టు మేనేజ్మెంట్ వంటి కంప్యూటర్ ఆధారిత ఉద్యోగాలు కాలగర్భంలో కలిసిపోతాయని సులేమాన్ హెచ్చరిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ఈ విభాగాలలో 15 వేల మంది ఉద్యోగులను తొలగించింది. ఇంకా తొలగింపుల ప్రక్రియ నిత్యం కొనసాగుతూ ఉంటుందని పేరు మోసిన ఐటీ కంపెనీలు చెబుతున్నాయి. ఈ ప్రకారం చూసుకుంటే ఈ విభాగాలలో పని చేసేవారు వేరే మార్గాలు చూసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## బండి భగీరథ్ కేసులో మరో సిట్

**హైకోర్టు జడ్జిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలపై ప్రభుత్వ నిర్ణయం**
**పోలీసుల అదుపులో నిందితుడు దామోదర్**



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బండి భగీరథ్ పోక్సో కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. హైకోర్టు జడ్జిపై సోషల్ మీడియాలో పెట్టిన అనుచిత పోస్టులను దర్యాప్తు చేసేందుకు ప్రభుత్వం మరో సిట్ ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ప్రధాన నిందితుడు దామోదర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఇదే వ్యవహారంలో మరికొందరిపై కేసులు నమోదు చేసింది. వీటిని దర్యాప్తు చేసేందుకు జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. బండి భగీరథ్‌కు పోక్సో కేసు విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవి దేవిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం తీవ్ర కలకలం రేపింది. బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే.. దానికి ప్రతిఫలంగా జడ్జి మాధవి దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ కొన్ని ఐటీ సెల్, సోషల్ మీడియా వేదికల్లో అనుచిత ఆరోపణలతో కూడిన పోస్టులను సర్క్యులేట్ చేశారు. ఈ నెల 16న రాత్రి జరిగిన ఈ కేసు విచారణ ప్రారంభంలోనే జస్టిస్ మాధవి దేవి ఈ పోస్టులపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తుల సంఘం నేతలు కూడా ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండించడంతో పాటు సదరు పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేయడం కీలక పరిణామం గా మారింది.

### 15 ఏళ్లుగా మమత అడ్డుకుంది..

## సుబేందు 15 నిమిషాల్లో చేసేశాడు




**ముద్ర, డెస్క్:** ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ పెంచడంలో చికెన్ నెక్ రహదారి అత్యంత కీలకం. ఈ రహదారికి సంబంధించిన 120 ఎకరాలను వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సుబేందు అధికారి బిఎస్ఎఫ్ కు అప్పగించారు. 15 ఏళ్లు ఇవ్వకుండా మమతా బెనర్జీ కేంద్రాన్ని ఇబ్బంది పెట్టింది. సుబేందు మాత్రం కేవలం 15 నిమిషాల్లోనే దీనిని బిఎస్ఎఫ్ కు ఇస్తూ నిర్ణయం తీసుకు న్నారు. బెంగాల్ రాష్ట్రంలో చికెన్ నెక్ రహదారి అత్యంత ముఖ్యమైనది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాలకు ఇది సరిహద్దుగా ఉంది. ఈ రహదారి పొడవు 122 కిలో మీటర్లు ఉంటుంది. 22 కిలోమీటర్ల వెడల్పు ఉంటుంది. దీని భద్రతను ఇకపై బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ చూసుకుంటుంది. ఈ కారిడార్ చుట్టూ బిఎస్ఎఫ్ కంచె నిర్మిస్తుంది. దీనివల్ల సరి హద్దు దేశాల నుంచి చొరబాట్లు రాకుండా ఉంటాయి. కేవలం చైనా, భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మాత్రమే కాకుండా. మనదేశంలో ఉన్న ఈ కారిడార్ పరిధిలో ఉన్న ఏడు ప్రాంతాలలో రోడ్లను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మిస్తుంది. ఈ ప్రాంతంలో వర్షాలు పడటం వల్ల కొండ చరియలు విరిగిపడేవి. దీంతో ఈశాన్య రాష్ట్రాలకు రాకపోకలు అంతగా ఉండేవి కాదు. ఈ రహదారిని అప్పగించాలని కేంద్రం అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. మమత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. చివరికి బెంగాల్ రాష్ట్రంలో ఇప్పుడు ప్రభుత్వం మారడంతో చికెన్ నెక్ రహదారి బిఎస్ఎఫ్ ఆధీనంలోకి వచ్చేసింది. తద్వారా ఇక్కడ కంచె నిర్మాణం వేగవంతం కానుంది. అంతేకాదు ఈశాన్య రాష్ట్రాలకు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది.

## మోదీ పిలుపు.. మారిన ట్రెండ్..

**- మాల్దీవులకు 'షాక్' ఇస్తూ లక్షద్వీప్ వైపు భారతీయుల అడుగులు**



**ముద్ర, డెస్క్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చే పిలుపులను దేశ ప్రజలు ఎంతవరకు పాటిస్తారు? అవి కేవలం రాజకీయ సభల నినాదాలకే పరిమితమవుతాయా? లేక సామాన్యుల దైనందిన జీవనశైలిని.. వారి నిర్ణయాలను ప్రభావితం చేస్తాయా? ఈ ప్రశ్నలకు సమాధానం వెతకాలనుకుంటే.. తాజాగా వెలుగులోకి వచ్చిన లక్షద్వీప్ పర్యాటక రంగ గణాంకాలను పరిశీలించాల్సిందే. ప్రధాని ఒక పిలుపు ఇస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థపై.. ప్రజల ప్రయాణ ప్రాధాన్యతలపై ఎలాంటి పెను మార్పులు తీసుకురాగలదో చెప్పడానికి లక్షద్వీప్ ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది. రికార్డుల రాత మార్చిన ఆర్టీఐ వివరాలు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా సేకరించిన తాజా వివరాల ప్రకారం.. గత నాలుగేళ్లలో లక్షద్వీప్‌ను సందర్శించిన పర్యాటకుల సంఖ్య ఊహించని రీతిలో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ పెరిగింది. ముఖ్యంగా 2024 జనవరి నెలలో ప్రధాని నరేంద్ర మోదీ లక్షద్వీప్‌లో పర్యటించిన తర్వాత అక్కడి టూరిజం చిత్రపటమే మారిపోయింది. ఒకప్పుడు మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి భారతీయులు విదేశీ బీచ్ డెస్టినేషన్ అనగానే మాల్దీవుల వైపు మొగ్గు చూపేవారు. కానీ ఇప్పుడు ఆ స్థానాన్ని మన దేశంలోని లక్షద్వీప్ వేగంగా భర్తీ చేస్తోందని అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.గణాంకాలను పరిశీలిస్తే.. 2020వ సంవత్సరంలో కేవలం 3,875 మంది పర్యాటకులు మాత్రమే లక్షద్వీప్‌ను సందర్శించారు. కానీ 2024 నాటికి ఆ సంఖ్య ఏకంగా 68,328 మందికి చేరింది. కేవలం 2023 సంవత్సరంతో పోల్చి చూసినా 2024లో దాదాపు 47 శాతం పర్యాటక వృద్ధి నమోదు కావడం విశేషం.మాల్దీవులకు గట్టి ఎదురుదెబ్బ!ఇదే సమయంలో భారతీయ పర్యాటకులపైనే ఎక్కువగా ఆధారపడే మాల్దీవుల టూరిజం మార్కెట్ భారీగా కుదేలైంది. మాల్దీవుల పర్యాటక శాఖ విడుదల చేసిన నివేదికల ప్రకారం.. 2023లో దాదాపు 2.09 లక్షల మంది భారతీయులు ఆ దేశాన్ని సందర్శించగా, 2024 నాటికి ఆ సంఖ్య 1.30 లక్షలకు పడిపోయింది. అంటే కేవలం ఏడాది వ్యవధిలోనే మాల్దీవులకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్యలో సుమారు 37.5 శాతం తగ్గుదల నమోదైంది.ఈ మార్పు వెనుక ఉన్న అసలు కథేంటి?2024 జనవరిలో ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. అక్కడి స్వచ్ఛమైన నీలం రంగు సముద్ర తీరాలు, స్నార్కెలింగ్ అనుభవాలను పంచుకుంటూ.. "భారత దేశంలోనే ప్రపంచ స్థాయి టూరిజం అనుభవాన్ని పొందవచ్చు" అంటూ ఆయన దేశ ప్రజలకు ఒక బలమైన సందేశాన్ని ఇచ్చారు.సరిగ్గా అదే సమయంలో మాల్దీవులకు చెందిన కొందరు మంత్రులు ప్రధాని మోదీపై, భారతీయులపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఇది కాస్తా తీవ్ర రూపం దాల్చి సోషల్ మీడియాలో "బాయ్‌కాట్ మాల్దీవ్స్" ట్రెండ్‌గా మారింది. దీనికి తోడు పలువురు భారతీయ సినీ ప్రముఖులు, క్రీడాకారులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, ప్రముఖ ట్రావెల్ బుకింగ్ సంస్థలు సైతం మాల్దీవుల బుకింగ్స్‌ను రద్దు చేసుకుంటూ లక్షద్వీప్‌ను ప్రమోట్ చేశాయి. ఫలితంగా దేశీయ పర్యాటక రంగంలో లక్షద్వీప్ ఒక హాట్ టాపిక్‌గా మారిపోయింది.ఆర్థిక అనిశ్చితి వేళ మోదీ కొత్త పిలుపు!లక్షద్వీప్ సాధించిన ఈ విజయం కేవలం పర్యాటక రంగానికే పరిమితం కాలేదు. ప్రస్తుతం ఇరాన్ యుద్ధ వాతావరణం, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో.. ప్రధాని మోదీ దేశ ప్రజలకు మరో కీలకమైన పిలుపునిచ్చారు. దేశీయ ప్రయోజనాల దృష్ట్యా, విదేశీ మారక నిల్వలను కాపాడుకోవడం కోసం ప్రజలు తమ వినియోగ అలవాట్లను మార్చుకోవాలని ఆయన సూచిస్తున్నారు.అనవసరమైన విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, ఇంధన వినియోగాన్ని అదుపులో ఉంచుకోవాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ఎక్కువగా ఉపయోగించాలని, అలాగే బంగారం కొనుగోళ్లను తగ్గించుకోవాలని ఆయన కోరుతున్నారు. లక్షద్వీప్ ఉదాహరణను బట్టి చూస్తే ప్రధాని మోదీ జాతీయతతో కూడిన ఆర్థిక సందేశాలు ఇచ్చినప్పుడు ప్రజలు దాన్ని కేవలం నినాదాలుగా తీసుకోకుండా తమ నిజ జీవితంలో ఆచరిస్తూ స్పష్టమైన ప్రవర్తనా మార్పును చూపిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తాజా గణాంకాలపై వీడని సస్పెన్స్!అయితే ఈ విజయ ప్రస్థానంలో ఒక ఆసక్తికరమైన సందేహం కూడా తెరపైకి వచ్చింది. 2026 లో దాఖలైన ఈ ఆర్టీఐ దరఖాస్తుకు ప్రభుత్వం సమాధానమిస్తూ కేవలం 2024 వరకే పర్యాటక గణాంకాలను వెల్లడించింది. కానీ గడిచిన 2025 సంవత్సరానికి సంబంధించిన పర్యాటకుల సంఖ్యను మాత్రం అందులో చేర్చలేదు. లక్షద్వీప్‌లో టూరిజం ఇంతలా ఊపందుకున్న తరుణంలో గతేడాది (2025) నాటి తాజా గణాంకాలను ప్రభుత్వం ఎందుకు అధికారికంగా వెల్లడించలేదు? మౌలిక సదుపాయాల కొరత లేదా పర్యాటక సామర్థ్య పరిమితుల వల్ల ఏమైనా మార్పులు జరిగాయా? అనే ప్రశ్నలు ఇప్పుడు పర్యాటక రంగ నిపుణుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ ఒక దేశాధినేత పిలుపుతో దేశ ప్రజల ఆలోచనా విధానం, ప్రయాణ అలవాట్లు మారి.. ఒక ప్రాంతం అంతర్జాతీయ స్థాయిలో వెలుగులోకి రావడం మాత్రం భారత పర్యాటక చరిత్రలో ఒక అరుదైన మైలురాయిగా నిలిచిపోతుంది.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
బుధవారం 20.05.2026
www.mudranews.in | @mudranews



**శరీరంలో వేడి తగ్గేందుకు తినాల్సిన పండ్లు**

కర్బూజా, నారింజ వంటి పండ్లు వేసవి అలసటను దూరం చేస్తాయి. విటమిన్-C ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.



# వీధిలో తేలే మిత్రులు.. శత్రువులు

బ్రాహ్మణీయ మనువాదం, పెట్టుబడిదారీ దోపిడీ, భూస్వామ్య అవశేషాల కలయికతో నిర్మితమైన భారత రాజ్యం పీడిత ప్రజలను విడదీసి పాలిస్తోంది. కులాలుగా చీల్చి, మతాలుగా వేరు చేసి, ప్రాంతాలుగా విడదీసి, స్త్రీపురుష అసమానతలను పెంచి, ఆదివాసీ గిరిజనులను అడవుల నుంచి బహిష్కరించి, కార్మిక రైతాంగాన్ని అప్పుల బానిసలుగా మార్చి, బహుజన సమాజాన్ని పరస్పర అనుమానాలతో బలహీనపరచి పాలకవర్గాలు తమ ఆధిపత్యాన్ని కాపాడుకుంటున్నాయి. దళితులు, బీసీలు, ఎస్టీలు, ఆదివాసీలు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, ప్రాంతీయంగా అణచివేతకు గురైన ప్రజలు విడివిడిగా ఉన్నంతకాలం ఈ దోపిడీ రాజ్యానికి ప్రమాదం లేదు. కానీ పీడిత జనసమూహాలు తమ అస్తిత్వం, ఆత్మగౌరవం, ఆర్థిక, రాజకీయ హక్కుల కోసం వీధిని ఆక్రమించిన క్షణం నుంచి వైరుధ్యాలు బహిర్గతమవుతాయి. అప్పుడే తేలుతారు మిత్రులు. అప్పుడే బయటపడతారు శత్రువులు. లెనిన్ చెప్పిన మాట కేవలం కార్మిక సమ్మెలకే పరిమితం కాదు. కార్మికులు సమ్మెలోకి దిగినప్పుడు పెట్టుబడిదారుల అసలు స్వభావం బయట పడుతుంది. అలాగే దళిత బహుజనులు వీధిలోకి దిగితే బ్రాహ్మణీయ మనువాద శక్తుల అసలు స్వభావం బయటపడుతుంది. ఆదివాసీలు జల్, జంగల్, జమీన్ కోసం పోరాడితే కార్పొరేట్ దోపిడీ ముఖం బయటపడుతుంది. మైనార్టీలు సమాన హక్కుల కోసం నిలబడితే మెజారిటేరియన్ మతరాజకీయాల అసలు రూపం బయటపడుతుంది. మహిళలు స్త్రీ విముక్తి కోసం రోడ్డెక్కితే పితృస్వామిక సమాజపు క్రూరత్వం బహిర్గతమ వుతుంది. ప్రాంతీయ ప్రజలు తమ భాష, వనరులు, స్వాభిమాన హక్కుల కోసం ఉద్యమిస్తే కేంద్రకృత ఆధిపత్య రాజకీయాల నిజస్వరూపం బయటపడుతుంది.

ఇంట్లో కూర్చొని దోపిడీని అర్థం చేసుకోవడం అసాధ్యం. సోషల్ మీడియా విప్లవాలు పాలకవర్గాలను కదిలించవు; వీధి పోరాటాలే రాజ్యాన్ని వణికిస్తాయి. సభలలో వినిపించే ప్రసంగాలు కొంత ఆలోచనను కలిగిస్తాయి. కానీ వీధిలో జరిగే పోరాటం మాత్రమే స్పష్టతను ఇస్తుంది. ఎందుకంటే వీధి రాజకీయాల ప్రయోగశాల. వీధి వైరుధ్యాల తరగతి గది. వీధి చైతన్యపు విశ్వవిద్యాలయం. అక్కడే ముసుగులు ఊడిపోతాయి. అక్కడే వైఖరులు తేలిపోతాయి. అక్కడే మాటలకూ చేతలకూ మధ్య అంతరం బయటపడుతుంది.

ఎన్నికల సమయంలో బీసీలు మా వెన్నెముక అంటారు. దళితులు మా కుటుంబం అంటారు. గిరిజనుల అభివృద్ధి మా బాధ్యత అంటారు. మైనార్టీల రక్షణ మా కర్తవ్యం అంటారు. స్త్రీ విముక్తి మా లక్ష్యం అంటారు. ప్రాంతీయ అభివృద్ధి మా అజెండా అంటారు. కానీ అదే వర్గాలు తమ హక్కుల కోసం వీధిలోకి వస్తే పాలకవర్గ పార్టీలు మౌనంగా మారిపోతాయి. లేదా బహిరంగంగా అణచివేతకు దిగుతాయి. ఓట్ల కోసం పలికిన ప్రేమ, అధికారాన్ని కాపాడుకునే క్షణంలో ద్వేషంగా మారిపోతుంది. ఈ రాజకీయ ద్వంద్వచరిత్రను బట్టబయలు చేసేది వీధి పోరాటమే.

వీధిలోకి వచ్చే ఉద్యమం రాజ్య స్వభావాన్ని కూడా నగ్నంగా చూపిస్తుంది. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు ఇచ్చిందని పాలకులు ఉపన్యాసాలు ఇస్తారు. కానీ ఆ హక్కులు అమలు చేయమని ప్రజలు అడిగితే ముందుకు వచ్చేది పోలీసు బలగం. కేసులు, అరెస్టులు, లాఠీచార్జీలు, అక్రమ నిర్బంధాలు, యూఏపీఏ వంటి నిర్బంధ చట్టాలు, దేశద్రోహ ముద్రలు. అప్పుడు ప్రజలకు అర్థమవుతుంది ఈ రాజ్యం తటస్థం కాదని. ఇది పెట్టుబడిదారీ భూస్వామ్య పాలకవర్గాల ప్రయోజనాలను కాపాడే నిర్బంధ యంత్రాంగమని. కులగణన అడిగితే ఎందుకు భయం? ప్రైవేట్ రంగ రిజర్వేషన్లు అడిగితే ఎందుకు నిరాకరణ?



భూమి పంచమంటే ఎందుకు కాల్పులు? అటవీ హక్కులు అడిగితే ఎందుకు ఎన్‌కౌం టర్లు? మైనార్టీలు భద్రత కోరితే ఎందుకు దేశద్రోహ ముద్ర? మహిళలు న్యాయం కోరితే ఎందుకు పాత్రహత్య? ప్రాంతీయ ప్రజలు న్యాయం కోరితే ఎందుకు అణచివేత? ఇవన్నీ వీధిలోనే బహిర్గతమవుతాయి.

వీధి కేవలం బాహ్య శత్రువులను మాత్రమే కాదు, అంతర్గత బలహీనతలను కూడా బయటపెడుతుంది. దళితుల్లో ఉపకుల విభేదాలు, బీసీల్లో అంతర్గత ఆధిపత్యాలు, ఆదివాసీల్లో నాయకత్వ విభజనలు, మైనార్టీల్లో మతపరమైన అనుమానాలు, మహిళా ప్రశ్నలను పక్కన పెట్టే పురుషాధిక్య దృక్పథాలు, ప్రాంతీయ ఉద్యమాల్లో అవకాశవాద రాజకీయాలు అన్నీ అక్కడే బయటపడతాయి. "ముందు మా కులం", "ముందు మా మతం", "ముందు మా ప్రాంతం", "ముందు మా నాయకుడు" అనే సంకుచిత భావాలు ఉద్యమాన్ని ఎలా దెబ్బతీస్తాయో అర్థమవుతుంది. ఎవరు ప్రజా నాయకులు? ఎవరు దళారీ నాయకులు? ఎవరు చివరి వరకూ నిలబడతారు? ఎవరు బేరసారాలకు అమ్ముడైపోతారు? అన్నది వీధిలోనే తేలిపోతుంది. అందుకే వీధి నాయకత్వానికి పరీక్షా కేంద్రం.

చరిత్ర చెబుతున్న గొప్ప పాఠం ఇదే. మహాడ్ సత్యాగ్రహం వీధిలో జరిగింది కాబట్టే నీళ్లు తాగడం హక్కుగా మారింది. మండల్ ఉద్యమం వీధిలోకి వచ్చింది కాబట్టే బీసీ రిజర్వేషన్లు జాతీయ చర్చగా మారాయి. తెలంగాణ ఉద్యమం వీధిని ఆక్రమించింది కాబట్టే ఢిల్లీ మెడ వంచింది. రైతాంగ ఉద్యమం ఢిల్లీ సరిహద్దులను దిగ్బంధించింది కాబట్టే కేంద్రం వెనక్కి తగ్గింది. చరిత్రలో ఒక్క హక్కూ పాలకవర్గాలు స్వచ్ఛందంగా ఇచ్చింది లేదు. పోరాడి సాధించిందే హక్కు.

ఇప్పుడు అవసరమైంది పీడిత వర్గాల ఐక్య రాజకీయాలు. దళితులు, బహుజనులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, కార్మికులు, రైతులు, ప్రాంతీయ ప్రజలు ఒకే వేదికపై నిలబడాలి. కులగణన కోసం, భూమి పంపకం కోసం, జల్ జంగల్ జమీన్ కోసం, విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల కోసం, ప్రైవేట్ రంగ రిజర్వేషన్ల కోసం, స్త్రీ విముక్తి కోసం, సమాన వేతనాల కోసం, మైనార్టీ రక్షణ కోసం, ప్రాంతీయ న్యాయం కోసం వీధిని ఆక్రమించాలి. అప్పుడు ఎవరు నిజంగా మనతో ఉన్నారో తెలుస్తుంది. ఎవరు కేవలం ఓట్ల కోసం నటిస్తు న్నారో తెలుస్తుంది. ఎవరు బహిరంగ శత్రువో తెలుస్తుం ది. ఎవరు మౌన ద్రోహులో కూడా తెలుస్తుంది.

వీధిని వదిలిన ప్రజలు చరిత్రను కోల్పోతారు. వీధిని ఆక్రమించిన ప్రజలు చరిత్రను రాస్తారు. వీధి ప్రజలకు కేవలం నినాదాలు నేర్పదు. రాజకీయ శాస్త్రం నేర్పుతుంది. చైతన్యం నేర్పుతుంది. కులవిముక్తి దిశ చూపిస్తుంది. పితృస్వామ్య వ్యతిరేక చైతన్యం పెంచుతుంది. మతాంధతను ఎదుర్కొనే ధైర్యం ఇస్తుంది. ప్రాంతీయ స్వాభిమానానికి రాజకీయ రూపం ఇస్తుంది. "మన సమస్య వ్యక్తిగతం కాదు, సామూహికం" అని చెబుతుం ది. "మన దుస్థితి యాదృచ్ఛికం కాదు, నిర్మాణాత్మకం" అని అర్థం చేస్తుంది. "మన పోరాటం ఒక్క డిమాండ్ కోసం కాదు, సమగ్ర విముక్తి కోసం" అని గుర్తు చేస్తుంది.

అందుకే వీధిలోకి రావడం అంటే కేవలం నిరసన కాదు. అది శక్తి ప్రదర్శన. అది రాజకీయ ప్రకటన. అది సామాజిక స్వీయపరిచయం. అది మిత్రశత్రువుల గుర్తింపు. అది ఉద్యమానికి అద్దం. అది విప్లవానికి నాంది.

వీధిలోకి రాని ఉద్యమం తన బలాన్ని తెలుసుకోదు. వీధిలోకి రాని ప్రజలు తమ మిత్రులను గుర్తించలేరు. వీధిలోకి రాని సమాజం తన శత్రువులను చూడలేరు. కానీ వీధిని ఆక్రమించిన క్షణం నుంచి నిజాలు బయటపడతాయి. ముసుగులు ఊడిపోతాయి. వైఖరులు తేలిపోతాయి. వర్గ స్వభావాలు బహిర్గతమవుతాయి.

**వీధిలోనే తేలుతారు మిత్రులు, వీధిలోనే బయట పడతారు శత్రువులు, వీధిలోనే రగులుతుంది చైతన్యం, వీధి లోనే కూలిపోతుంది దోపిడీ వ్యవస్థ.**

**- పి . రేణుక భూంపల్లి**
**తెలంగాణ మహాత్మాజ్యోతిభా పూలే బీసీ గురుకులాలలో గెస్ట్ ఫ్యాకల్టీ మన్సూరాబాద్ హైదరాబాద్**



## హైదరాబాద్ లో విస్తరించిన ఐసాల్వ్డ్ ఇండియా

- కొత్తగా మరిన్ని ఉద్యోగాలు
- కీలక కేంద్రాన్ని ప్రారంభించిన టీజీ స్పీడ్, ఇన్వెస్ట్ మెంట్ డైరెక్టర్



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** హ్యూమన్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ (హెచ్ సిఎం) పరిష్కారాల వేదిక ఐసాల్వ్డ్ తమ కార్యకలాపాలను విస్తరించడంలో కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్‌లో తమ నూతన కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించింది. దేశంలో ఇప్పటికే నిర్వహిస్తోన్న తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తూ, ఇంజనీరింగ్ ఆవిష్కరణలు, ఉత్పత్తి అభివృద్ధికి భారతదేశాన్ని ఒక వ్యూహాత్మక కేంద్రంగా ఐసాల్వ్డ్ కొనసాగిస్తున్న పెట్టుబడులను ఈ కొత్త కార్యాలయం ప్రతిబింబిస్తుంది. ఐసాల్వ్డ్ యొక్క ఏకీకృత పీపుల్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్‌ను ముందుకు తీసుకెళ్లడంలో, అలాగే ప్రొడక్ట్ ఇంజనీరింగ్, ఏఐ-ఆధారిత సామర్థ్యాలు , ప్లాట్‌ఫామ్ డెలివరీ విభాగాలలోని బృందాలకు మద్దతు ఇవ్వడంలో ఈ హైదరాబాద్ కార్యాలయం అత్యంత కీలకంగా నిలవనుంది. ఈ విస్తరణలో భాగంగా టెక్నాలజీ, ప్రొడక్ట్ మరియు ఇంజనీరింగ్, అలాగే పన్ను మరియు పేరోల్ ప్రాసెసింగ్‌తో సహా బ్యాక్-ఆఫీస్ కార్యకలాపాలలో తమ ఉద్యోగుల సంఖ్యను ఐసాల్వ్డ్ వేగంగా పెంచుకుంటోంది. 23 నార్త్‌వెస్ట్‌లో 28,000 చదరపు అడుగుల కొత్త స్థలంలో కొలువుదీరిన ఐసాల్వ్డ్ ఇండియా, 2027 చివరి నాటికి 400 మంది ఉద్యోగులను నియమించుకోవాలని యోచిస్తోంది. తాజాగా మంగళవారం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర స్పీడ్ & ఇన్వెస్ట్‌మెంట్ సెల్ ప్రోగ్రామ్ డైరెక్టర్ వల్లబి మాట్లాడుతూ, యునైటెడ్ స్టేట్స్ వెలుపల తమ అతిపెద్ద కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఐసాల్వ్డ్ హైదరాబాద్‌ను ఎంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఐసాల్వ్డ్ ఇండియాలో 65% లింగ వైవిధ్యత, ఇది ఒక కంపెనీలో చాలా అరుదుగా కనిపిస్తుందని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న , అత్యంత ఆకర్షణీయమైన జీసీసీ హబ్‌లలో ఒకటిగా హైదరాబాద్ మారుతుందని, ఈ కేంద్రం అత్యాధునిక హెచ్‌సీఎం టెక్నాలజీని అభివృద్ధి చేయడానికి ప్రపంచ బృందాలతో కలిసి పనిచేస్తుందన్నారు. ఐసాల్వ్డ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రజ్ఞా గుప్తా మాట్లాడుతూ ఐసాల్వ్డ్ ప్లాట్‌ఫామ్‌ను తాము ఎలా అభివృద్ధి చేస్తామనే విషయంలో ముందడుగును ఈ విస్తరణ సూచిస్తుందన్నారు. దాదాపు 40 ఏళ్లగా హెచ్‌ఆర్ రోజువారీ సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి సారించామని, ఆ సవాళ్లు మారుతున్న కొద్దీ, వేగంగా ఆవిష్కరణలు చేయగల మా సామర్థ్యం కీలకంగా మారుతుందన్నారు. ఐసాల్వ్డ్ ఇండియా జనరల్ మేనేజర్ యోగేష్ మోర్ మాట్లాడుతూ హైదరాబాద్ ఒక ఏఐ టాలెంట్ కేంద్రంగా ఆవిర్భవిస్తోందని, ఇది తమ టెక్నాలజీ వృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## శారీరక సాక్షరత ప్రాముఖ్యం పెరగాలి



**ముద్ర, హైదరాబాద్ :** సమాజానికి ఎంతో ప్రయోజన కారి అయిన శారీరక సాక్షరత ప్రాధాన్యత గురించి క్రీడా సమాజమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల ప్రజలు కు తెలియాలని పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగాతెలంగాణ క్రీడాశాఖ ఆధ్వర్యంలో యువత సాధికారత, ఫిట్‌నెస్ ప్రోత్సాహానికి అంకితమైన "యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్-2026" కార్యక్రమాలను ఈ నెల 18 నుండి 23 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల సందర్భంగాఈరోజు మే 19, 2026న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో పుల్లెల గోపీచంద్ "ఫిజికల్ లిటరసీ" అంశంపై ప్రత్యేక ఉపన్యాసం అందించారు. యువతలో ఆరోగ్యకర జీవనశైలి, క్రమశిక్షణ, మానసిక దృఢత్వం, క్రీడాస్ఫూర్తి పెంపొందించడంలో ఫిజికల్ లిటరసీ ప్రాముఖ్యతపై గోపీచంద్ తన అనుభవాలను పంచుకోన్నారు. శారీరక సాక్షరత యొక్క ప్రయోజనాలు కేవలం ఒక క్రీడారంగానికి కాదు యావత్తు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. ఒక దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చే ముఖ్యమైన రంగాల్లో క్రీడారంగం ముందు స్థానంలో నిలుస్తుందని ఆయన అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (SATG) వైస్ ఛైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ క్రీడల్ని ప్రోత్సహించే రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామీణ స్థాయిలో క్రీడల ప్రోత్సాహంపై ప్రభుత్వ దృష్టికోణాన్ని వివరించారు. "యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్-2026" ద్వారా శారీరక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, క్రీడల్లో సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, సమగ్ర కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని క్రీడా ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు సుజాత, రవితేజ, గచ్చిబౌలి స్టేడియం అడ్మిన్స్ట్రేటర్ కన్నం మధు, కోచ్ లు యువ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లుడి కోసం.. కిలోన్నర వెండితో చెప్పులు



**ముద్ర డెస్క్ :** బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ.. చిన్న పరిమాణంలో ఆభరణాలు కొనాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. కానీ, మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి మాత్రం అల్లుడి కోసం వెండితో ప్రత్యేకంగా రూపొందించిన కొల్హాపురి చెప్పులను కానుకగా ఇచ్చాడు. వీటి తయారీకి ఏకంగా కిలోన్నర లోహాన్ని వినియోగించడం గమనార్హం. మొత్తంగా ఈ పాదరక్షల కోసం దాదాపు రూ.4లక్షలకుపైగా ఖర్చు పెట్టడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కొల్హాపూర్‌కు చెందిన ప్రముఖ చర్మకారుడు విక్రాంత్ మాలి ఈ ప్రత్యేక చెప్పులను రూపొందించాడు. దాదాపు ఎనిమిది రోజులు శ్రమించాడు. వీటిని తయారు చేసినందుకు రూ.22 వేలు ఛార్జీగా తీసుకున్నట్లు సమాచారం. ఇదిలాఉంటే, ప్రస్తుత అధిక మాసంలో కొల్హాపూర్, సాంగ్లీ ప్రాంతాల్లో అల్లుళ్లకు బహుమతులు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది.

# కేఆర్ఎంబీ మరో 'సారీ'

- కృష్ణా నదీ జలాల వాటాలు, ఇతర కీలక అంశాలపై చర్చ వాయిదా
- ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాల ముందస్తు రాజకీయ, పరిపాలనా ముఖ్యాంశాల నేపథ్యంలో నిర్ణయం




**ముద్ర, తెలంగాణ బ్యూరో :** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వాటాలు, ఇతర కీలక అంశాలపై చర్చించేందుకు ప్రతిపాదించిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) 21వ సమావేశం మరోసారి వాయిదా పడింది. ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాల ముందస్తు రాజకీయ, పరిపాలనా ముఖ్యాంశాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నది. సమావేశానికి సంబంధించిన తర్వాత తేదీని త్వరలోనే వెల్లడిస్తామని కృష్ణా బోర్డు స్పష్టం చేసింది. ఈ సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధికారులకు అధికారికంగా చేరవేసింది. వాస్తవానికి 21వ బోర్డు సమావేశాన్ని మొదట ఈ నెల 14న నిర్వహించాలని నిర్ణయించారు. అదే రోజున ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం ఖరారు కావడంతో భేటీని ఈ నెల 21కి వాయిదా వేస్తూ గతంలో నిర్ణయం తీసుకున్నారు. మార్చిన తేదీ అయిన ఈ నెల 21న రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. దీంతో ఈ కీలకమైన కేఆర్ఎంబీ సమావేశాన్ని మరోసారి వాయిదా వేయాలని తెలంగాణ ప్రభుత్వం బోర్డును కోరింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిశీలించిన కృష్ణా బోర్డు.. 21న జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించింది.

## పీజీఈసెట్ వాయిదా

**ఈ నెల 28న జరగాల్సిన పరీక్ష జూన్ 1న నిర్వహణ**
**బక్రీద్ పండుగ నేపథ్యంలో నిర్ణయం**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఈ నెల 28న జరగాల్సిన టిజి పీజీఈసెట్-2026 ప్రవేశ పరీక్షను వాయిదా వేసినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 28న జరగాల్సిన పరీక్షను జూన్ 1న నిర్వహించనున్నట్లు మంగళవారం ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. అయితే పరీక్ష సమయాల్లో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో జరగాల్సిన మిగిలిన పరీక్షలు మునుపటి షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా కొనసాగుతాయని వివరించారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 22 న ఉదయం 11 గంటల నుండి అధికారిక వెబ్‌సైట్ www.pgecet.tgche.ac.in ద్వారా తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ తెలిపారు. సవరించిన షెడ్యూల్ ను వెబ్ సైట్లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

## 'ఐక్య' నా బిడ్డ లాంటిదే..
# వాయిస్‌లెస్‌కు వాయిస్‌గా ఉంటుంది

**- మంచు మనోజ్**

**ముద్ర, హైదరాబాద్ :** టాలీవుడ్ హీరో మంచు మనోజ్ తన పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా తన కొత్త ట్రస్ట్ 'ఐక్య ధైర్య సేనా సమితి', సినీ ప్రయాణం, రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఐక్య' ట్రస్ట్‌ను వాయిస్‌లెస్‌కు వాయిస్‌గా నిలబెట్టాలనే ఉద్దేశంతో ప్రారంభిస్తున్నామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్ల కలయికతోనే ట్రస్ట్‌కు 'ఐక్య ధైర్య సేనా సమితి' అని పేరు పెట్టామని, ఈ ట్రస్ట్ తమకు ఓ బిడ్డ లాంటిదని భావోద్వేగంగా చెప్పారు. ట్రస్ట్‌కు ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని స్పష్టం చేసిన మనోజ్, త్వరలోనే దాని నియమాలు, విధివిధానాలు ప్రకటిస్తామని తెలిపారు. జూన్ 7న ప్రారంభం కానున్న తన కొత్త చిత్రం 'రక్షక్' ప్రారంభోత్సవంలో 'ఐక్య'కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తానన్నారు. మహిళా సాధికారత నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తాను డీసీపీ పాత్రలో కనిపించనున్నట్లు చెప్పారు. సినీ ప్రయాణంపై స్పందించిన మనోజ్, కెరీర్‌లో కొత్త ఉత్సాహం నింపిన దర్శకులు విజయ్ కనకమేడల, కార్తిక్ ఘట్టమనేనిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక రాజకీయాల విషయానికి వస్తే.. "మేం పుట్టినప్పటి నుంచే రాజకీయాల్లో ఉన్నాం" అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తన భార్య పోటీ చేస్తారని వెల్లడించారు. ప్రస్తుతం 'డేవిడ్ రెడ్డి', 'మోహన రాగ మ్యూజిక్' సహా పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నట్లు తెలిపారు. 'వాట్ ది ఫిష్' సినిమా వీసా సమస్యల కారణంగా వాయిదా పడిందన్నారు. అలాగే తన భార్య మౌనిక నిర్వహిస్తున్న 'నమస్తే వరల్డ్' టాయ్స్ త్వరలో బెంగళూరు, తెలుగు రాష్ట్రాల్లో విస్తరించనున్నట్లు వెల్లడించారు.



### శరీరంలో వేడి తగ్గేందుకు తినాల్సిన పండ్లు

పుదీనా శరీరానికి సహజమైన చలవను అందిస్తుంది.



మజ్జిగ, చట్నీ లేదా జ్యూస్‌లో కలిపి తీసుకుంటే తక్షణ కూలింగ్ ఎఫెక్ట్ లభిస్తుంది.

## నేడు మెడికల్ షాపులు బంద్

**- ప్రజలు ఆందోళన చెందవద్దు: జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్**

**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:** దేశవ్యాప్తంగా మే 20న నిర్వహించనున్న మెడికల్ షాపుల బంద్ సందర్భంగా జిల్లాలో మందుల లభ్యతలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ మేరకు కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపినట్లు వెల్లడించారు. ప్రజల అత్యవసర వైద్య అవసరాలు, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ పట్టణాల్లో కనీసం మూడు మెడికల్ షాపులు చొప్పున బంద్ రోజున కూడా అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. అలాగే ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న ఫార్మసీలు యథావిధిగా కొనసాగుతాయని, ప్రజారోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవి బంద్‌లో పాల్గొనడం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల ఆవరణలో ఉన్న జీవన్ ధారా జనరిక్ మెడికల్ షాపులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మెడ్‌ప్లస్, అపోలో వంటి రిటైల్ ఫార్మసీలు కూడా బంద్ రోజున సేవలను కొనసాగిస్తాయని తెలిపారు. ప్రతి ప్రాంతం, పట్టణంలో కనీసం ఒక మెడికల్ షాప్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మందుల లభ్యతకు సంబంధించిన సమాచారం లేదా అత్యవసర వైద్య అవసరాల కోసం బంద్ రోజున ప్రజలు జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్‌ను 8333818147 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## 28న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:** నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ గురువారం ఉచిత కంటి చికిత్స మరియు కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. ఈ శిబిరం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలో గది నెంబర్–102లో, ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల అనంతరం క్యాటరాక్ట్ (కంటి పొర) సమస్య ఉన్న వారికి మహబూబ్‌నగర్ జిల్లా ఏనుగొండలోని లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా ఏనుగొండకు తరలించే ఏర్పాట్లు కూడా చేసినట్లు వెల్లడించారు. శిబిరానికి వచ్చే రోగులు ముందుగా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకొని వాటి రిపోర్టులను వెంట తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ లేదా ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీతో పాటు ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు. ఆపరేషన్ అనంతరం రోగులను 30వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు పాత కలెక్టరేట్ కార్యాలయం వద్ద దింపనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9440 876556, 7386940480 లలో సంప్రదించాలని తెలిపారు.

## హెచ్‌ఐవీ నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**- డీఎంహెచ్ఓ డాక్టర్ కే. రవికుమార్**



**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం సమీక్ష సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కే. రవికుమార్ హెచ్‌ఐవీ నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాలకు చెందిన ఐసీటీసీ కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి హెచ్‌ఐవీ నియంత్రణ చర్యలు, అవగాహన కార్యక్రమాల అమలును సమీక్షించారు. ప్రతి గర్భిణికి హెచ్‌ఐవీ స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, ఐసీటీసీ కేంద్రాలకు వచ్చే వారికి గోప్యతతో కూడిన కౌన్సెలింగ్, పరీక్షలు అందించాలని సూచించారు. హెచ్‌ఐవీ పాజిటివ్ కేసులను వెంటనే ఏఆర్‌టి కేంద్రాలకు పంపించి చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. యువతలో ఎయిడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించేలా స్వచ్ఛంద సంస్థలు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

ఈ సమావేశంలో దిశా కార్యక్రమ మేనేజర్ రమేష్, డీడీఎం సాయికుమార్, రవీందర్ రెడ్డి, వివిధ ఐసీటీసీ కేంద్రాల కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎంఆర్డీఎస్ & లింక్ వర్కర్స్ స్కీం స్వచ్ఛంద సంస్థ సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 'పోక్సో' చట్టంపై న్యాయ అవగాహన సదస్సు

**ముద్ర, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా కొండపల్లి గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'జాగృతి పథకం–2025' కింద "సురక్షిత బాల్యం – సురక్షిత భవిష్యత్" అంశంపై పోక్సో చట్టంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల హక్కుల పరిరక్షణ, బాలలపై లైంగిక వేధింపుల నివారణపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రతినిధి వి. రాజేందర్ మాట్లాడుతూ పిల్లల భద్రతకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. వేధింపులకు గురవుతున్న పిల్లల విషయాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు భయం వీడి తమ సమస్యలను తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులతో పంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి, ప్యానెల్ అడ్వకేట్ వేంకటేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి దర్శల్లి, ఏ.ఈ.ఓ అనూష, పాఠశాల విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోలును సజావుగా నిర్వహించాలి

**- మూడు రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేస్తాం..**

**- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





**ముద్ర, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:**

జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ఇప్పటికే 70 శాతం పూర్తైందని, మిగిలిన కొనుగోలు ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. మార్కెట్ యార్డులో భారీగా మొక్కజొన్న నిల్వ ఉండటంతో తడిసిపోకుండా ముందుగా తూకం వేయాలని అధికారులను ఆదేశించారు. లారీల కొరత నివారణకు చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ గోదాములు సరిపోకపోతే ప్రైవేట్ గోదాములను వినియోగించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు.

అనంతరం జిల్లాలోని ఎనిమిది కొనుగోలు కేంద్రాల పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, మార్క్ఫెడ్ డిఎం చంద్రమౌళి, డీఏవో వీరప్ప, డిపిఓ శ్రీకాంత్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ విమల, గద్వాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్, గద్వాల మండల వ్యవసాయాధికారి ప్రతాప్ కుమార్, తహసిల్దార్ హరికృష్ణ, పిఎసిఎస్ ఇన్చార్జి సీఈవో రాజు, తదితరులు ఉన్నారు.

### ఉపాధి శిక్షణ కార్యక్రమాలను యువత వినియోగించుకోవాలి

యువత నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని, ప్రభుత్వం నిర్వహించే ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గద్వాల ఏటీసీలో నిర్వహించిన యూత్ వీక్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు కెరీర్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. ఏటీసీలో ఆధునిక పరికరాలతో నిర్వహిస్తున్న శిక్షణ యువతలో సృజనాత్మకత పెంచుతుందని తెలిపారు. పీఎంఈజీపీ, ముద్ర, విశ్వకర్మ వంటి పథకాల ద్వారా బ్యాంకు రుణాలు పొందవచ్చని అన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్, హిందీ, ఆంగ్ల భాషలపై పట్టు పెంపొందించుకుంటే ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

అలంపూర్ పర్యాటక ప్రాంతాలపై ఆర్కియాలజీ శాఖ రూపొందించిన బ్రోచర్లను కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం ఏటీసీలో విద్యార్థులకు శిక్షణ అందించే యంత్ర పరికరాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, పర్యాటకశాఖ ఏడి నాగలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పనాధికారి చరణ్ దీప్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుషిత, మత్స్యశాఖ అధికారి షకీలా భాను, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత ఉండాలి



**- కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:**

కోడేరు మండలంలోని పసుపుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్, ధాన్యంలో తేమ శాతాన్ని తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు జరుగుతున్నాయా అనే విషయంపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు పండించిన పంటకు న్యాయమైన ధరతో పాటు సకాలంలో చెల్లింపులు అందేలా కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. తేమశాతం అధికంగా ఉంటే కొనుగోలు ఆలస్యం అవుతుందని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించేందుకు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తూకం విధానం, రికార్డు నిర్వహణ, టోకెన్ విధానం తదితర అంశాలను కూడా పరిశీలించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.



## వారం రోజుల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలి

**- ధన్వాడ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మార్చాలి**

**- కలెక్టర్ సీహెచ్ ప్రియాంక**

**ముద్ర, నారాయణ పేట:**

మరికల్ గురుకుల పాఠశాల/కళాశాలలో రూ.43 లక్షలతో చేపట్టిన మరమ్మతు పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ సీహెచ్ ప్రియాంక ఆదేశించారు. మంగళవారం పాఠశాలను సందర్శించిన కలెక్టర్ శానిటేషన్, ఎలక్ట్రికల్, ఇతర నిర్మాణ పనులను పరిశీలించి పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు.

ధన్వాడ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని గుర్తించిన కలెక్టర్, భవనాన్ని వెంటనే ఖాళీ చేసి విద్యార్థులను సురక్షితమైన భవనానికి తరలించాలని ఆదేశించారు. మరికల్ లేదా నారాయణ పేటలో ప్రభుత్వ లేదా ప్రైవేట్ భవనంలో అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాత్కాలికంగా అద్దె భవనం గుర్తించి విద్యార్థులను అక్కడికి మార్చాలని అధికారులకు తెలిపారు.

ఈ సందర్భంగా ధన్వాడకు వచ్చిన కలెక్టర్‌ను రైతులు కలిసి కొనుగోలు కేంద్రంలో విక్రయించిన ధాన్యంపై మరికల్ వెంకటేశ్వర రైస్ మిల్లు యజమాని కోత విధించాడని ఫిర్యాదు చేశారు.

దీనిపై స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లై అధికా రికి ఫోన్ చేసి వెంటనే విచారణ నిర్వ హించి సాయంత్రం వరకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

# బంగారం దిగుమతి సుంకం తగ్గించాలి

**- హరి నారాయణ భట్టడ్**




**ముద్ర, నారాయణపేట:**

బంగారం దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం పెంచిన సుంకాన్ని వెంటనే తగ్గించాలని నారాయణపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి నారాయణ భట్టడ్ డిమాండ్ చేశారు. బంగారు, వెండి దిగుమతులపై పెరుగుతున్న నియంత్రణలు, ఏఎ స్కీం కింద విధించిన పరిమితులకు నిరసనగా నారాయణపేటలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరోజు బంద్ నిర్వహించారు. దీంతో పేట సరాఫ్ బజార్ నిర్మానుష్యంగా మారింది. ఈ సందర్భంగా హరి నారాయణ భట్టడ్ మాట్లాడుతూ, బంగారు వ్యాపార రంగంపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు. దిగుమతి సుంకాలు పెరగడం వల్ల బంగారం ధరలు అధికమై సామాన్య ప్రజల పెళ్లిళ్లకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా బంగారం, వెండి సరఫరా వ్యవస్థలో అనిశ్చిత పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.

ఈ ప్రభావం పెద్ద వ్యాపారులతో పాటు చిన్న, మధ్య తరగతి బంగారు దుకాణాలు, ఆభరణాల తయారీ కార్మికులపై తీవ్రంగా పడుతోందన్నారు. జ్యువెలరీ రంగానికి ప్రోత్సాహకాలు అందించి, చిన్న వ్యాపారులకు అనుకూల విధానాలు రూపొందించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో సమర్పించారు.

ఈ కార్యక్రమంలో బులియన్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్ చామకూర, కోశాధికారి వెంకటయ్య, షఫీ చాంద్, దస్తగిరి చాంద్, పవన్ కుమార్ వైకుంట్ , వామన్ గేరి కార్తీక్, సాకేత్ భట్టడ్, సంగంనాథ్ హీరే మర్ లతో పాటు మరికల్, మక్తల్, మద్దూరు మండలాల బులియన్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల్ జిల్లా క్రికెట్ జట్ల ఎంపిక

**ముద్ర, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:** జోగులాంబ గద్వాల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా మంగళవారం గద్వాలలోని ఇండోర్ స్టేడియంలో అండర్–12, అండర్–14, అండర్–16 కేటగిరీలలో ప్రతి విభాగం నుండి ప్రాథమికంగా 25 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శరత్ కుమార్, సెక్రటరీ శ్రీనివాసులు, కోచ్ లు తెలిపారు. అంతర్గత మ్యాచ్‌లు నిర్వహించి, చివ రికి ఒక్కో విభాగం నుండి 18 మందిని తుది జట్లుగా ఎంపిక చేయనున్నారు. ఎంపికైన జట్లకు ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్లు నిర్వహిస్తామని, ప్రతిభ ఆధారంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జట్టును ఎంపిక చేస్తామని అసోసియేషన్ తెలిపింది. నెల రోజుల పాటు సాగే ఈ క్యాంప్‌లో పిల్లలకు క్రికెట్ మెలకువలు నేర్పించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్ది మని నిర్వాహ కులు పేర్కొన్నారు.

# అధిక యూరియా వినియోగం భూసారానికి హానికరం

**–జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:**

అధికంగా యూరియా వినియోగించడం వల్ల భూసార సంతులనం దెబ్బతిని పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హెచ్చరించారు. వానాకాలం–2026 వ్యవసాయ సీజన్‌కు సంబంధించిన జిల్లా స్థాయి ఎరువుల పర్యవేక్షణ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లు పాల్గొన్నారు. రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువులు, సూక్ష్మ పోషకాలు, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని కలెక్టర్ సూచించారు. శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులు వాడటం ద్వారా మాత్రమే మెరుగైన దిగుబడులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎరువుల దుకాణదారులు రైతులను అనవసర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయవద్దని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి రఘునాథ్ రావు, మార్క్‌ఫెడ్ డీఎం తమీన తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
20.05.2026 బుధవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**శరీరంలో వేడి తగ్గేందుకు తినాల్సిన పండ్లు**

కొబ్బరి నీళ్లు వేసవిలో బెస్ట్ నేచురల్ ఎనర్జీ డ్రింక్‌గా పని చేస్తాయి. చెమటతో కోల్పోయిన ఎలక్ట్రోలైట్‌స్‌ను వెంటనే భర్తీ చేస్తాయి.



## ధాన్యం నిల్వ కోసం స్థలాన్ని సమకూర్చుకోవాలి

- కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ముద్ర ప్రతినిధి, నిర్మల్ :**

జిల్లాలో ధాన్యం నిల్వ కోసం మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే గోదాములకు తరలించాలన్నారు. ముందు జాగ్రత్త చర్యగా అదనపు ధాన్యం నిల్వ చేసేందుకు స్థలం సమకూర్చు కోవాలన్నారు. ఇతర జిల్లాల్లో గోదాములు అందుబాటులో ఉంటే, ఆ ప్రదేశాలు గుర్తించి ధాన్యం అక్కడికి తరలించాలన్నారు. ధాన్యం నిరంతరాయంగా తరలింపునకు అనుగుణంగా తగినన్ని లారీలు, తగినంత మంది హమాలీలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్థలం సాకుతో కేంద్రీయ విద్యాలయం తరలించే ఆలోచన చేయవద్దు..

- జగిత్యాలపై కనీస అవగాహన లేక అహంకారంతో మాట్లాడుతున్నారు
- అభివృద్ధికి నిధులు కోరితే ముఖ్యమంత్రిని బిచ్చగాడు అని అంటారా?
- జగిత్యాల అభివృద్ధిపై ఎంపీ దృష్టి పెట్టాలి : ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**ముద్ర ప్రతినిధి, జగిత్యాల :**

కేంద్రీయ విద్యాలయంను స్థలం సాకు చూపి ఎంపీ అరవింద్ జగిత్యాల నుంచి తరలించే ఆలోచన చేయవద్దని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఎంపీ అరవింద్ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఫెడరల్ స్ఫూర్తి లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులు కోరడంలో తప్పేముందని, నిధులు కోరితే ముఖ్యమంత్రిని బిచ్చగాడు అని అంటారా? ఇలాంటి వాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నానన్నారు. గత 5 ఎండ్ల లో తెలంగాణ రాష్ట్రం జీఎస్టీ రూపం లో కేంద్రానికి 2 లక్షల కోట్ల పైగా ఇస్తే కేంద్రం మాత్రం 85 వేల కోట్ల నిధులు ఇచ్చిందన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో ఎమ్మెల్యేలతో పాటు స్థానిక ఎంపీకి కూడా బాధ్యత ఉంటుందని గుర్తు చేశారు. ఇరిగేషన్ శాఖ మంత్రిని కేంద్రీయ విద్యాలయం స్థలం విషయంలో కలవాల్సిన బాధ్యత ఎంపీకి ఉందని, నేను అనేక సార్లు కలిసి 5 ఎకరాలు కేటాయించాలి అని వినతి పత్రాన్ని అందజేశానన్నారు. కేంద్రీయ విద్యాలయం స్థలం సేకరణ లో ఎమ్మెల్యే అసమర్థ అంటే, నేను జగిత్యాల నియోజవర్గానికి అవసరమైన జాతీయ రహదారులు, బ్లాక్ స్పాట్ రోడ్డులు, వంతెనలు, జగన్నాద్ పూర్ బ్రిడ్జి నిధులు మంజూరు చేయాలని ఎంపీ అరవింద్ కి, కేంద్ర మంత్రులకు వినతులు ఇస్తే ఇప్పటి సమాధానం లేదని ఇది అసమర్థత కాదా? అని ప్రశ్నించారు. చల్గల్ లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు చిత్తశుద్ధి తో ఉన్నానని, వాలంతరి అనేది స్వయం ప్రతిపత్తి సంస్థ అని, సంస్థ అభివృద్ధి పై ఎప్పుడైనా ఆలోచన చేశారా? మండిపడ్డారు. టి ర్ నగర్ లోని టీచర్స్ కాలని దగ్గర జాతీయ రహదారి కి 200 మీటర్ల దూరంలో 6 ఎకరాల స్థలం సిద్ధంగా ఉందని, జగిత్యాల నియోజకవర్గం పై కనీస అవగాహన లేకుండా అహంకారంతో మాట్లాడుతున్నారని, విద్యార్థుల భవిష్యత్ తో రాజకీయం వద్దని పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో అన్ని ఆలయాలకు నిధులు కేటాయించానని, కుల, మత రాజకీయాలు నాకు అలవాటు లేదన్నారు. నేడు రాష్ట్రములో అతి పెద్ద సమస్యగా మారిన వడ్లు, మక్కల కొనుగోలు ఎఫ్సిఐ ధాన్యం సేకరణ లో జాప్యం వల్లనే రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. టీడీపీ, బీజేపీ అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కేంద్రం మక్కలు కొనట్లేదని గుర్తు చేశారు. గడిచిన 6 నెలల్లోఎఫ్సిఐ ద్వారా ఎంత ధాన్యం సేకరణ చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం మద్దతు ధర పెంచి చేతులు దులుపుకుంటుందన్నారు. మామిడి మార్కెట్ కోసం వాలంతరీ భూమి 10 ఎకరాలు ఇస్తే ముస్లింలకు ఇచ్చారు అని అంటారా? అక్కడ 90 శాతం మామిడి అమ్మే రైతులు హిందువులు కాదా, హిందూ వ్యాపారులు లేరా? అని ప్రశ్నించారు. ఎంపీ అరవింద్ జగిత్యాల పై దృష్టి పెడతా అంటే మంచిదని, జాతీయ రహదారి వంతెనలు, జగన్నాద్ పూర్ బ్రిడ్జి, బ్లాక్ స్పాట్ రోడ్డులు పూర్తి అయ్యే విధంగా నిధులు మంజూరు పై దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి, డిపిసిసి సెక్రటరీ బండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు నాగభూషణం, గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగోరి దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, నాయకులు గట్టు సతీష్, ముజీబ్ బాషా, అడువాల లక్ష్మణ్, బాల ముకుందం, కౌన్సిలర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్ తో లారీ దగ్ధం

**ముద్ర ప్రతినిధి, జగిత్యాల :**



జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ బైపాస్ రోడ్డులో మల్లన్న గుడి సమీపంలో టి.ఆర్.నగర్ కు చెందిన టిప్పర్ ప్రమాదవశాత్తు దగ్ధం అయింది. రోడ్డుపై వెళ్తుండగా ఒక్కసారిగా షాట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో డ్రైవర్ అప్రమత్తంగా వ్యవరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

- నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ చైర్మన్ చిత్రా మిశ్రా
- పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్



**ముద్ర, కరీంనగర్ :**

గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ సమావేశం చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. గర్భస్థ పూర్వ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పీసీపీఎన్‌డీటీ) అమలుపై సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్, డీసీపీ వెంకట రమణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వైద్యాధికారులు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్ల పై కఠినంగా వ్యవహరించాలని సూచించా రు. నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాలు, ఆస్పత్రులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్య బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అవసరమైతే పోలీసు శాఖ సహకారంతో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని సూచించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమనీ,, జిల్లాలో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలందరికీ ఈ చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులు సంయుక్తంగా స్కానింగ్ సెంటర్లలో తరచూ తనిఖీలు నిర్వహించాలని నిబంధనలు పాటించని కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ, మహిళా సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో లింగ నిర్ధారణ పరీక్షలు ఎక్కడా జరగకుండా పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ మాట్లాడుతూ భ్రూణ హత్యలను పూర్తిగా నివారించడంతో పాటు ఆడపిల్లల పట్ల వివక్షను తగ్గించి, మహిళల హక్కులను పరిరక్షించే దిశగా సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని సమర్థవంతంగా అధికారులు అమలు చేయాలని సూచించారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి మూడు నుంచి ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ వెంకటరమణ, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ప్రకృతి, ప్రశాంతి, భువన, ఎన్జీవో ప్రతినిధులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పెట్రోల్, డీజిల్ ధరలతో
# సామాన్యుడి నడ్డి విరుగుతోంది

- మోదీ సర్కార్ వైఫల్యం వల్లే నీట్ పరీక్షా పత్రం లీక్ అయింది
- బీజేపీ నేతలు మాటల గారడి చేసి ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారు
- కార్పోరేట్ శక్తులకు కోట్ల రూపాయల ప్రజాధనం ధారాదత్తం చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నారు
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్



**ముద్ర, కరీంనగర్ :**

నాలుగు రోజుల్లో పెట్రోల్,డీజిల్ పై లీటరుకు నాలుగు రూపాయల చొప్పున భారం వేసి సామాన్యుడి నడ్డి విరుస్తున్న కేంద్రం ప్రభుత్వం ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్చ, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ మోడీ సర్కార్ మొదటినుంచి మాటల గారడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని,కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దారదత్తం చేసి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ ధరలు ఒక్కసారి పెంచితే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని విడుతల వారీగా పెంచుతూ ప్రజలపై తీవ్ర భారం మోపాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని ప్రజలు గమనించాలని సమయం వచ్చినప్పుడు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని నరేందర్ రెడ్డి ప్రజలను కోరారు. ఇప్పటికైనా ధరల పెరుగుదలను ఆపాలని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఖాళీ ఖజానా అప్పజెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ కూడా ధరలు పెంచలేదని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నీట్ పరీక్షా పత్రం లీక్ కు సంబంధించి దేశ వ్యాప్తంగా 26 లక్షల మంది రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ప్రధాని మోడీ కి మైకు దొరికితే చాలు మాటల గారడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేస్తారని పాలన మాత్రం చేత కాదని నరేందర్ రెడ్డి విమర్శించారు. నీట్ పరీక్షా పత్రం లీక్ పై బీజేపీ నాయకులు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన లాగే బీజేపీ ప్రభుత్వం కూడా నడుస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నీ లీక్ లే అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగడ్బందీగా పోటీ పరీక్షలు నిర్వహించి 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని అన్నారు. సమావేశంలో తాజొద్దీన్,పిట్టల రవీందర్,కార్పోరేటర్లు మల్లికార్జున రాజేందర్,గంట శ్రీనివాస్, జగన్ రెడ్డి, పర్వతం మల్లేశం, వరాల నర్సింగం, నాయకులు చాడగొండ బుచ్చిరెడ్డి, టెల భూమయ్య, సరిల్ల ప్రసాద్, బాలరాజు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, మ్యాకల నర్సయ్య, బత్తిని చంద్రయ్య, సుదర్శన్,మాసుం ఖాన్, శ్రీధర్ రెడ్డి, షెహెన్షా, భారీ, బషీర్, ఖలీల్, జమీల్, హనీఫ్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



**మంత్రి అడ్లూరికి సరస్వతి పుష్కరాల ఆహ్వానం**

**ముద్ర, హైదరాబాద్**

ఈనెల 21వ తేదీ నుండి జూన్ ఒకటో తేదీ వరకు నిర్వహించే సరస్వతి పుష్కరాల పుష్కరాలకు హాజరు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి రాష్ట్ర దేవాదాయ శాఖ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు హైదరాబాదులో ఆహ్వాన పత్రికను అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర త్రివేణీ సంగమ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం వద్ద, ఈ నెల 21 నుంచి జూన్ 1 వరకు అత్యంత వైభవంగా జరగనున్న "సరస్వతి అంత్య పుష్కరాల" మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా కోరారు.

## పుష్కరాలలో వైద్య శిబిరాల ఏర్పాటు

- వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్

**మహాదేవపూర్,ముద్ర :**

సరస్వతి అంత్య పుష్కరాలలో కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 10 వైద్య శిబిరాలు మరియు 20 పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన రెండు ఆసుపత్రులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ రవీంద్ర నాయక్ పరిశీలించారు. సరస్వతి అంత్య పుష్కరాలలో భక్తులకు అందించనున్న వైద్య సేవల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ కాళేశ్వరం క్షేత్రాన్ని సందర్శించారు. సందర్భంగా డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ, సరస్వతి అంత్య పుష్కరాలకు భారీగా వచ్చే భక్తులకు సమగ్ర వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య శిబిరాలలో అవసరమైన మందులు, సిబ్బంది, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు, హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాం అధికారులు మరియు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పలు సమస్యలపై కలెక్టర్‌కు బీజేవైఎం వినతి

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:**

వరిధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల లేమి, తరుగు తేమ పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టి యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని కోరుతూ నిర్మల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్ ఆధ్వర్యంలో కలెక్టర్ భవేశ్ మిశ్రాకు వినతి పత్రాన్ని మంగళవారం సమర్పించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, గన్ని బ్యాగుల కొరత, హమాలీలు లారీలు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పడకేసిందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. తరుగు, తేమ పేరుతో దళారులు దోపిడీ చేస్తున్నారని, రైతు చెమటను తేమ పేరుతో కొలిచే ఈ దోపిడిని తక్షణమే అరి కట్టాలని కోరారు. కొనుగోళ్లు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారని పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రంపై స్పందించిన కలెక్టర్ భవేష్ మిశ్రా ఈనెలాఖరు లోగా కొనుగోలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మేడిసెమ్మె రాజు, మహిళా నాయకురాలు అలివేలు మంగ, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ బుర్ర రమేష్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుమ్మరి వెంకటేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## డీఈఓకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సన్మానం



**ముద్ర ప్రతినిధి, నిర్మల్:**

నిర్మల్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డీఈఓ దర్శనం భోజన్న ను ఘనంగా సన్మానించారు. గత విద్యా సంవత్సరంలో జరిగిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచారు. ఈ నేపథ్యంలో విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సంఘ ప్రతినిధులు ఎంసీ లింగన్న , జనార్ధన్, రమేష్ , జనార్ధన్, బాల కిషన్, పి విలాస్, ఎం రాజేశ్వర్, రాములు, పోతన్న, జి రమేష్, శేషాద్రి, వేణుగోపాల్ తదితరులున్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
బుధవారం 20.05.2026
www.mudranews.in | @mudranews



## శరీరంలో వేడి తగ్గేందుకు

తినాల్సిన పండ్లు పెరుగు, మజ్జిగ వేసవిలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన ఆహారాలు.ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు ఒంటికి చల్లదనాన్ని ఇస్తాయి.



## అమ్మవారికి నవకలశ పంచామృత అభిషేకం



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో మంగళవారం మృగశిర నక్షత్రం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి నవకలశ పంచామృత అభిషేకాన్ని అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన ఆలయంలో స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో సుప్రభాత సేవతో నిత్య కైంకర్యాలు జరిగాయి. లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనం, నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

## పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్



**ముద్ర, యాదగిరిగుట్ట :** ఈ నెల 29, 30, 31 తేదీలలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్.పి.ఆర్.డి ) రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల వాల్ పోస్టర్‌ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కురునెల్లి వెంకట్ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సాధన కోసం, వారి సంక్షేమం కోసం నాయకత్వ పటిమను పెంపొందించేందుకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చే ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. . ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ( ఎన్ పి ఆర్ డి ) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, జిల్లా నాయకులు పాండాల శ్రీహరి, నరేష్ నాయక్ పాల్గొన్నారు.

## ఏ రంగంలోనైనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ప్రతి ఒక్కరు ఏ రంగంలోనైనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కే. ధనంజనేయులు అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యా చరణ ప్రణాళికలో యువజన, క్రీడల వారోత్సవం 2వ రోజు మంగళవారం "కెరీర్ & స్కిల్ దేవ్. డే, ఎంపవర్ స్కిల్స్ &ఫ్యూచర్ " జిల్లా స్థాయి లో ఏ టీ సి భువనగిరిలో వర్చ్యువల్ అవార్నెస్ కార్యక్రమం స్కిల్ డెవలప్మెంట్ జాయింట్ డైరెక్టర్, జనరల్ మేనేజర్ టీజీస్టెప్ కే.వేణు గోపాల్ రావు, యంగ్ ఇండియా ఫిసికల్ ఎడ్యుకేషన్ & స్పోర్ట్స్ యూనివర్సిటీ డాక్టర్ కే.నర్సయ్య, సాఫ్ట్ స్కిల్ ఎస్ఎంఈ యంగ్ ఇండియా ఫిసికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ పి.మమతా రావు, డైరెక్టర్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆఫీస్ కలనల్ సునీల్ యాదవ్, శౌర్యా చక్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బీజేపీ నిరసన ప్రదర్శన



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ ప్రజా పాలన కాదు (ఇందిరాపాలన)రాక్షస పాలన" అంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, అలాగే రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వైయంతి, సుర్వి శ్రీనివాస్, పట్టణ ప్రదాన కార్యదర్శి ఉడుత భాస్కర్, ఓబీసీ మోర్చా రాష్ట కార్యవర్గ సభ్యులు రత్నపురం శ్రీశైలం, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు బాలశంకర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జనగాం కవిత, బెజ్జెంకి రామకృష్ణ రెడ్డి, తుమ్మల నగేష్, ఎరుపుల శివ, కేతరాజు శ్రీనివాస్, కారుపాటి రాజు, బందారు శివశంకర్, తాదూరి రాజు, కొల్లోజు సతీష్, రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ జగన్ కు వినతి పత్రం అందజేశారు.

## నీటి సమస్య లేకుండా చేస్తా

### మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** పట్టణంలో నీటి సమస్య లేకుండా చేస్తానని భువనగిరి మున్సిపల్ చైర్మలన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 25వ వార్డ్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో బోర్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ బెండ స్వరూప లాల్ రాజ్, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# వారంలో కొనుగోళ్లు పూర్తి చేయాలి

### ధాన్యం కొనుగోలు సెంటర్లను ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**ముద్ర, సూర్యాపేట జిల్లా ప్రతినిధి:** ఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలోని రైస్ మిల్లుతో పాటు, పాతర్లపాడు గ్రామంలోని అరోహి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. నూతనకల్ మండలంలోని ఎర్రపహాడ్, మద్దిరాల, గుమ్మడివల్లి, తుంగతుర్తి, వెంపటి గ్రామం, రావులపల్లి ఎక్స్ రోడ్ వద్ద, తిరుమలగిరిలో కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు, నాగారం మండలం ఈటూరి గ్రామంలోని 'సోమేశ్వర రైస్ మిల్లు'ను సందర్శించి అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా అన్‌లోడింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఉండేందుకు వీలుగా, పెద్ద ఎత్తున అన్‌లోడింగ్ పాయింట్లను గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రానున్న వారం రోజులు అత్యంత కీలకమని కాబట్టి అధికారులు, మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేసి లారీలను వేగంగా అన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆత్మకూర్ (ఎస్) తహసిల్దార్ హమీసింగ్, నూతనకల్ తహసిల్దార్ శ్రీనివాసరావు, మద్దిరాల తహసీల్దార్ తబిత, వ్యవసాయ శాఖ ఎ ఓ రుహి, తుంగతుర్తి తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేషు కుమార్, ఏ డి ఏ రమేష్ బాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**ముద్ర, తుంగతుర్తి:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 2 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మద్దిరాల, నూతనకల్, ఆత్మకూర్ ఎస్, తుంగతుర్తి మండలాల్లో కొనుగోలు కేంద్రాల్లో తూకాలను, కొనుగోళ్లను పరిశీలించిన అనంతరం మాట్లాడారు తుంగతుర్తి తహసీల్దార్ దయానందం, ఎంపీడీవో శేష కుమార్, ఏడీఏ రమేష్ బాబు, ఎస్ఐ క్రాంతి కుమార్, ఏపీఎం యాదమ్మ పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడితే రౌడీ షీట్స్ నమోదు




### జిల్లా ఎస్పీ నరసింహ

**ముద్ర, సూర్యాపేట జిల్లా ప్రతినిధి:** కేసుల్లో సస్పెక్ట్ షీట్స్, హిస్టరీ షీట్స్, గంజాయి కేసుల్లో షీట్స్ ఉన్న వ్యక్తులకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు డివిజన్ స్థాయి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ హాజరై మాట్లాడారు. గతంలో చేసిన పనుల నుండి పాఠాలు నేర్చుకుని సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. సమాజ హితం కోసం, మంచి పనుల కోసం పాటుపడాలని కోరారు. అసాంఘిక చర్యలకు, నేరాలకు పాల్పడుతూ ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ నమోదు చేస్తాము, పిడి యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తాం అని హెచ్చరించారు. ప్రతి నెలా కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందరిపై పోలీసు నిఘా ఉన్నది ప్రస్తుత జీవన శైలి, ఎలాంటి పనులు చేస్తున్నారు అని గమనిస్తున్నాము అన్నారు. మంచి ప్రవర్తన కలిగి ఉంటే ఎలాంటి ఫైరవిలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన చేసి చట్టప్రకారం షీట్స్ ఎత్తి వేస్తామని అన్నారు. అలవాటుగా నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కటిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. కేసుల్లో పోలీసు దర్యాప్తులో వేగం, నాణ్యత పెరిగినది పక్కా ఆధారాలతో కోర్టులకు పంపిస్తాం అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడవద్దని అని కోరారు. కేసుల్లో త్వరితగతిన శిక్షలు అమలౌతున్నాయి అన్నారు. గరిడేపల్లి, మెళ్లచెరువు, మునగాల, మోతే పోలీస్ స్టేషన్ల నందు నమోదైన హత్య కేసుల్లో జీవిత ఖైదీ శిక్షలు పడ్డాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ లు ఏడుకొండలు, ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం, ఎస్ ఐ అనంతుల శివతేజ, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు తనిఖీ



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** పోచంపల్లి, బీబీనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిమంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలోని ఇంద్రాకిలాద్రి రైస్ మిల్లును అనంతరం జూలూరు ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు బీబీనగర్ మండలం రుద్రవెల్లి పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తరలింపు పరిస్థితులను సంబంధిత అధికారులతో కలిసి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను వినియోగించి ధాన్యం నిల్వ ప్రక్రియ చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి రైస్ మిల్లు, ఐకేపీ, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. హమాలీలు, లారీల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాత పార్టీ అని, గత రెండేళ్లుగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహిస్తోందని తెలిపారు.అక్కడక్కడ ఎదురవుతున్న సమస్యలను అన్ని శాఖల సమన్వయంతో పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే ధాన్యం ఎగుమతి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, సివిల్ సప్లై, మార్కెటింగ్ శాఖ అధికారులు, మండల ప్రజాప్రతి నిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## 22 నుంచి ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సమావేశాలు

### కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న



**ముద్ర, సూర్యాపేట జిల్లా ప్రతినిధి:** భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎం సి పి ఐ యు .పోలిట్ బ్యూరో .కేంద్ర కమిటీ సమావేశాలు ఈనెల 22 నుండి 24 వరకు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ రాష్ట్ర రాజధాని కిసాన్ భవన్లో నిర్వహిస్తున్నట్లు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న అన్నారు.ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులను ఐక్యం చేసి రాబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి చరమగీతం పాడటానికి కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావలసిన అవసరం ఉందని వెంకన్న అన్నారు.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ ముఖ్య అతిథిగా హాజరైతున్నారని. జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని. ఈ సమావేశాలకు 16 రాష్ట్రాల నుండి పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు. కేంద్ర కమిటీ సభ్యులు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కాటం నాగభూషణం. హాజరైతున్నారని వెంకన్న తెలిపారు

## 21 నుంచి వినూత్న బాలజాగృతి ఉద్యమం



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** బడి బయటి బాలలను గుర్తించి వారిని వివిధ పాఠశాలల్లో చేర్పించే "బాల జాగృతి" వినూత్న కార్యక్రమానికి ప్రేరణ బాలల వేదిక నడుం బిగించిన్నట్లు ప్రేరణ బాలల వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ అక్కెనపల్లి లక్ష్మణాచారి తెలిపారు. మే 21 నుంచి మొదలై 100 రోజుల పాటు కొనసాగే కార్యక్రమంలో విద్యార్థుల భాగస్వామ్యంతో స్థానిక ప్రతినిధుల సహకారం తీసుకొని మేడ్చ ల్ మల్కాజిగిరి జిల్లాతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరిలోని వెనుకబడిన ప్రాంతాలలో చిన్నారులు, తల్లిదండ్రులకు బాలల హక్కులపై అవగాహన కలిగించడ మేగాక బాల బాలికలను బడులకు రప్పించనున్నట్లు చెప్పారు. విద్యా వేత్తలు, ప్రజాప్రతి నిధులు, విద్యాధికారులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాలు సహకరించాలని కోరారు.

# వర్తక సంఘం రద్దు చేయాలని సంతకాల సేకరణ

### జాబితాను ఈవో, చైర్మన్ కు వినతి పత్రం అందించిన యాదాద్రి పరిరక్షణ కమిటీ



**ముద్ర, యాదగిరిగుట్ట:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట దేవస్థానంలో కొండపైన వర్తక సంఘాన్ని రద్దు చేయాలని ఈనెల 11న పాత గుట్ట చౌరస్తా వద్ద నిర్వహించిన సంతకాల సేకరణ జాబితాను మంగళవారం ఆలయ ఈవో ఐఏఎస్ భవాని శంకర్, ఆలయ చైర్మన్ నరసింహమూర్తికి యాదగిరిగుట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యం లో వినతిపత్రాన్ని అందించారు. యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం పేరిట దేవస్థానానికి సంవత్సరానికి 10 దుకాణాలకు కేవలం రూ. కోటి 68 లక్షల మాత్రమే చెల్లిస్తున్నారు. అదే ఒక సెల్ ఫోన్ కౌంటర్ టెండర్ సంవత్సరానికి రూ. 2 కోట్ల 22 లక్షల పైగా దేవస్థానానికి ఆదాయం సమకూరుతుంది. ఇదేవిధంగా ఇతర టెండర్లలో కోట్లలో ఆదాయం వస్తుంది దేవస్థానంలో ప్రతి టెండర్లు ఒక సంవత్సరం కాల పరిమితితో కొత్తవారికి ఉపాధి వ్యాపార అవకాశాలు కల్పించి దేవస్థాన ఆదాయాన్ని అభివృద్ధితోపాటు భక్తుల సౌకర్యాలు పెంచే ప్రణాళిక చేయాలి. ఒక్కరే దేవస్థానంలో దుకాణాలను కొనసాగించాలని నియమం లేదు. అందరికీ అవకాశాలు కల్పించే దిశగా టెండర్లు జరగాలి, కొండ కింద అన్నదానం కాంప్లెక్స్ వద్ద వర్తక సంఘం వారికి కేటాయిస్తూ గత ప్రభుత్వం వెసులుబాటుగా నిర్మించిన 112 షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లు వేస్తే దేవస్థానానికి ఆదాయం వస్తుంది. ఈనెల 31 నాటికి కొండపైన వర్తక సంఘంలోని దుకాణాలకు గడువు ముగుస్తుంది. కాగా ప్రతి సంవత్సరం దేవస్థానం పరిధిలో టెండర్లకు 3 నెలల టెండర్ నోటిఫికేషన్ జారీ చేస్తారు. కానీ టెండర్ల సమయం దగ్గర పడ్డ ఇంతవరకు టెండర్లు వేయకపోవడం గమనార్హం. కొండపైన దుకాణాలలో ప్రకటనలు జారీ చేస్తూ పాత, కొత్త వారికి అవకాశాలు కల్పిస్తున్నారు. అందులో భాగంగా కొండపై ఉన్న దుకాణాలను కూడా టెండర్లు వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికంగా పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. దీని వల్ల దేవస్థానానికి సుమారు 20 నుంచి 30 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. అంతేకాదు కొత్తవారికి అవకాశం దక్కుతుంది. ప్రస్తుతం ఉన్న 112 దుకాణాల కుటుంబాలకి పూర్తి వ్యాపార టెండర్ల హక్కులు లేవు. దేవస్థానంలో ఆదాయం పెరిగితే అభివృద్ధి భక్తుల సౌకర్యాలు పెరుగుతాయి. తరతరాలుగా కొనసాగుతున్న వ్యాపార, ఆర్థిక దోపిడిని అరికట్టాలంటే కొత్త వారికి అవకాశాలు కల్పించాలనేది స్థానిక ప్రజలు నిరుద్యోగులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటబత్తిని ఆంజనేయులు రచ్చ శ్రీనివాస్ గ్యాద పాక బాల్ నరసయ్య మాటూరి బాలయ్య బోనగిరి శ్యామ్ ఆరేస్వామి బండ రామస్వామి దండ బోయిన వీరేష్ బండి వాసు పల్లపు బాలయ్య కర్రే ప్రవీణ్ బండి అనిల్ కొన్నే సంజీవ గుండ్లపల్లి లింగం కల్వకొలను సతీష్ బండి అనిల్ స్వర్గం నరేష్ సుదగాని శివ ఆవుల రాజు ముక్కెర్ల నరసింహ, మందోజ్ నరేష్ కర్రె శ్యామ్ తదితరులున్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
20.05.2026 బుధవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**శరీరంలో వేడి తగ్గేందుకు తినాల్సిన పండ్లు**

నిమ్మరసం, సత్తు డ్రింక్ వంటి పానీయాలు శరీరానికి ఉత్సాహాన్ని ఇస్తాయి. వడదెబ్బ, నీరసం సమస్యల నుంచి కాపాడటంలో ఇవి బాగా ఉపయోగపడతాయి.



## కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుల నియామకం





**ముద్ర ప్రతినిధి, మెదక్ :**

మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులను నియామిస్తూ టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. మెదక్ టౌన్ అధ్యక్షులుగా మందుగుల గంగాధర్, రామాయంపేట టౌన్ అధ్యక్షురాలుగా చింతల స్వప్న, మెదక్ మండల అధ్యక్షులుగా మార్గం నాగరాజు, హవేలీ ఘన్‌పూర్ మండల అధ్యక్షులుగా గుండారం కిరణ్ గౌడ్, పాపన్నపేట మండల అధ్యక్షులుగా నరేందర్ గౌడ్, చిన్న శంకరంపేట మండల అధ్యక్షులుగా మోహన్ నాయక్, రామాయంపేట మండల అధ్యక్షులుగా బండారి మహేందర్ రెడ్డి, నిజాంపేట్ మండల అధ్యక్షులుగా యెల్దుర్తి వెంకటేష్ లను నియమించారు. ఈ నియామకాలు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచనతో ప్రకటించారు. తమ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్, సీనియర్ రాష్ట్ర నాయకులు హన్మంత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరి పండించడానికి రైతులు ముందుకు రావాలి

- సిద్దిపేట కలెక్టర్ హైమావతి



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :**

వచ్చే ఖరీఫ్ సీజన్ లో సన్న వరి ధాన్యం పండించేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి పిలుపునిచ్చారు.మంగళవారం చేర్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మక్కలు, వరి ధాన్యం లిఫ్ట్ చెయ్యడం లో జాప్యం జరుగుతుందనీ గమనించి ఏంసిలోని షెడ్ ఉన్న ప్రాంతంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేయాలని ఏఎంసి సిబ్బందిని ఆదేశించారు. షెడ్ లోపల ఉన్న వరి, మక్కలను వెంటనే కాంటా చేసి కొనుగోలు చేసి శుభ్రం చేయాలని, ఏఎంసి చుట్టుపక్కల ప్రాంతాల నుండి కొనుగోలు ధాన్యాన్ని లారీలు ట్రాక్టర్ లో తరలించిన ధాన్యాన్ని ఇక్కడ దిగుమతి చేసి సివిల్ సప్లై అధికారుల సమక్షంలో భద్రపరచనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, వచ్చే ఖరీఫ్ లో మాత్రం సన్న వడ్లను పండించాలని, గత మూడు సీజన్ లుగా దొడ్డు రకం వడ్లు పండించడం వలన గోదాం మరియు మిల్లులో స్టోరేజ్ కి ఇబ్బందిగా ఉందని అందుకే రైతులు సన్న వడ్లు పండిస్తే రేషన్ దుకాణాలకు మన ధాన్యాన్ని పంపించనున్నట్లు రైతులకు తెలిపారు.

## ఉచిత ఆయుష్ వైద్య శిబిరం విజయవంతం

**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :**



సిద్దిపేట 39వ వార్డు పరిధిలోని "స్వేచ్ఛ బడి"లో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత కారణంగా వచ్చే ఎండదెబ్బ, వడదెబ్బ నివారణకు ప్రివెంటివ్ ఆయుష్ మందులను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, వెరికోస్ వెయిన్స్, అజీర్ణం, పక్షవాతం, పైల్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆయుష్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, సూచనలు అందించారు. శిబిరంలో 65 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ ఆయుష్ హాస్పిటల్‌లో ప్రస్తుతం ఓపీ సేవలు అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే ఐపి సేవలను కూడా ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలందరూ ఆయుష్ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ హాస్పిటల్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డా. ఉమాదేవి, 39వ వార్డు మాజీ కౌన్సిలర్ దీప్తి నాగరాజు, ఆయుష్ వైద్యులు డా. గౌతమీ ప్రియ, డా. నసీమున్నీసా, డా. బాలకుమారి, ఫార్మసిస్టులు జ్యోతి, సంతోషి రాణి, ఎస్ఎన్‌వోలు వెంకటేష్, రమేష్ స్వామి పాల్గొన్నారు. జిల్లా డీపీఎం డా. భాను తేజ కూడా హాజరయ్యారు.



# ఎక్కువ తూకం వేస్తే చర్యలు

- కలెక్టర్ ప్రతిమా సింగ్ హెచ్చరిక

**ముద్ర ప్రతినిధి, మెదక్ :**



ధాన్యం బస్తా 41 కిలోల కంటే ఒక్క గింజ ఎక్కువ తూకం వేసినా చర్యలు తప్పవని కలెక్టర్ ప్రతిమా సింగ్ హెచ్చరించారు. అన్నీ కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా

జరగాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదన్నారు. మంగళవారం రేగోడు మండలంలో ఏర్పాటు చేసిన పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అసస్మికంగా సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, ట్యాబ్ ఎంట్రీని పరిశీలించారు. సివిల్ సప్లై, రవాణా, డిఆర్డీఓ, సహకార తదితర శాఖల అధికారులు అలాగే కేంద్ర నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి అయ్యేలా బాధ్యత వహించాలని ఆదేశించారు.

**1.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం తూకం**

జిల్లాలో ఇప్పటి వరకు 1,85,688 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 37,072 రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. 26,191 మంది రైతులకు 260.03 కోట్ల రూపాయలు అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత స్పీడ్ అప్ చేసి, అకాల వర్షాల నుండి కాపాడడానికి టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపట్టాలన్నారు.

**ఇండ్ల గణన పారదర్శకంగా జరగాలి**

జనగణన2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. రేగోడ్ మండలకేంద్రంలోని కొత్వాన్ పల్లిలో జరుగుతున్న ఇండ్ల గణన ప్రక్రియని పరిశీలించారు. ఇంటింటి సర్వే సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా చూడటం ఎన్యుమరేటర్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం.. మొబైల్ యాప్ ద్వారా స్పష్టమైన, కచ్చితమైన వివరాలను సేకరించాలాన్నారు.

## నేడు మెడికల్ దుకాణాల బంద్

- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాం
- జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ

**ముద్ర ప్రతినిధి, మెదక్:**



అఖిల భారత ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు ఈనెల 20న మెదక్ జిల్లాలోని మెడికల్ షాపులు ఎక్కువగా మూసివేయబడే అవకాశం ఉంది. ఇబ్బందులు కలగకుండా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తరపున ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అత్యవసర మందుల అవసరమైతే ప్రజలు ఈ నంబర్లను సంప్రదించవచ్చని జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ తెలిపారు. హెల్ప్ డెస్క్ నంబర్లు: 9440155858, 9440025572, 9985466335, డీసీఏ హెల్ప్‌లైన్ నంబర్ : 18005996968, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, మెదక్ జిల్లా: 8333818140 ఫోన్ చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లాలోని ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న అన్ని ఫార్మసీలు మందుల సరఫరాకు అందుబాటులో ఉంటాయి. ప్రజలు ఆందోళన చెందకుండా అవసరమైన సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలి

**ముద్ర న్యూస్ :**

నిజామాబాద్ జిల్లా బిర్కూర్ పంట సాగులో ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు వెంకట్ రామ్, రషీద్ ఖాన్ పేర్కొన్నారు. బైరాపూర్‌లోని రైతు వేదికలో మంగళవారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పంట మార్పిడి విధానం వల్ల అనేక ఉపయోగాలున్నాయన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకం విత్తనాలను కొని సాగుచేయాలని రైతులకు సూచించారు. పంట అవశేషాలను కాల్చి వేయకుండా భూమిలో కలియదున్ని సాగు చేయాలని రైతులకు వివరించారు.

# జిల్లాను టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దాలి

- అదనపు కలెక్టర్ నగేష్

**ముద్ర ప్రతినిధి, మెదక్ :**



మెదక్ జిల్లాకు వేల ఏళ్ల చరిత్ర, అపారమైన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆచారాలు, గొప్ప గుర్తింపు ఉందని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మెదక్ జిల్లాను టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలు, వారసత్వ సంపదను కాపాడుకోవాలని సిఎస్ఐ పాఠశాల ఆడిటోరియంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ...పూర్వీకులు నిర్మించిన దేవాలయాలు, కోటలు,మసీదులు, పురాతన కట్టడాలు, జానపద కళలు, భాషలు, సాహిత్యం, సంప్రదాయ పండుగలు మన చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మునిపల్ ఛైర్పర్స న్ కనుగుల రాధిక భూపతి రాజ్ మాట్లాడుతూ.. యువత తమ సంస్కృతి, చరిత్ర పట్ల అవగాహన పెంచుకొని వాటి పరిరక్షణలో ముందుండాలని సూచించారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మాట్లాడుతూ...పురాతన దేవాలయాలు, శిల్పాలు, చారిత్రక కట్టడాలను రక్షించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, కవులు, రచయితలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా వార్తలు

### సరస్వతి అంత్య పుష్కరాలకు

# విద్యుత్ ఏర్పాట్లు పూర్తి

- సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

**మహాదేవపూర్, ముద్ర :**

సరస్వతి అంత్య పుష్కరాలకు అవసరమైన అన్ని విద్యుత్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.మొత్తం 330 ఎనిమిది మీటర్ల ఎత్తు గల స్తంభాలు, 152 తొమ్మిది మీటర్ల స్తంభాలు, 8 పదకొండు మీటర్ల స్తంభాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు 5 కి.మీ. 11 కేవీ లైన్, 12 కి.మీ. ఎల్‌టీ లైన్ వేయడం పూర్తయినట్లు వెల్లడించారు. మొత్తం 18 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.నిరంతరాయ విద్యుత్ సరఫరా నిర్వహణ కోసం 16 కీలక ప్రాంతాలలో 12 రోజుల పాటు రాత్రింబగళ్లు పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. విధుల్లో 4 మంది డివిజనల్ ఇంజినీర్లు, 6 మంది అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, 13 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు, 12 మంది సబ్ ఇంజినీర్లు, 13 మంది లైన్ ఇన్స్పెక్టర్లు, 9 మంది లైన్మెన్లు, 45 మంది అసిస్టెంట్ లైన్మెన్లు తదితర సిబ్బంది కలిపి మొత్తం 150 మంది విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు విఫలమైన సందర్భంలో వెంటనే మార్పిడి చేయడానికి అదనపు స్పేర్ ట్రాన్స్‌ఫార్మర్లను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. దేవాలయం, టెంట్ సిటీ, వీఐపీ ఘాట్, మెయిన్ ఘాట్, హరిత హోటల్ తదితర కీలక ప్రాంతాలకు డబుల్ ఫీడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఒక ఫీడర్‌లో అంతరాయం ఏర్పడినప్పటికీ మరో ఫీడర్ ద్వారా వెంటనే విద్యుత్ సరఫరా అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అలాగే బ్రేక్‌డౌన్ పరిస్థితుల్లో ప్రత్యేక బ్రేక్‌డౌన్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు.



### గిరిజన సహకార సంస్థలో

# చిరుద్యోగిదే హల్చల్

- కంప్యూటర్ ఆపరేటరే మేనేజర్ గా వ్యవహారం
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్‌మాదిగ

**మహాదేవపూర్, ముద్ర :**



మండల కేంద్రంలో ఉన్న గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న ఓ థర్డ్ పార్టీ ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నతను షాడో మేనేజర్ గా వ్యవహరిస్తూ హల్చల్ చేస్తున్నాడని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆరోపించారు. ఇతని అక్రమాలు అవినీతిపై తక్షణం విచారణ జరిపి ఇతర నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సహకార సంస్థకు మేనేజను నియమించకపోవడంతో ఎటునాగారంలోని డిఎం ఇన్చార్జిగా వ్యవహరిస్తుండగానే ఇందుకు కారణం. బియ్యం పూర్తిగా ఇతనిపై ఆధారపడడంతో అవినీతి అక్రమాలకు హద్దు లేకుండా పోయింది. మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థలో డిఆర్సి పాయింట్, ఏం ఎల్ ఎస్ పాయింట్, గ్యాస్ పంపిణీ గోదాం నిర్వహణ ఇతడు చెప్పినట్లే జరగాలి. వీటి నిర్వహణలో ఈ కాంట్రాక్టు ఉద్యోగి దూరుతూ అక్రమాలు చేస్తున్నట్టుగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు.ఈ కంప్యూటర్ ఆపరేటర్ అన్ని అక్రమాలకు కేరాఫ్ మారి ప్రతి దాంట్లో కమిషన్ డిమాండ్ చేస్తూ దందా నడిపిస్తున్నాడు. ఆ ఉద్యోగి కి నచ్చకుంటే ప్రభుత్వ ఉద్యోగులైన వారిని సైతం బ్లాక్ మెయిల్ చేసి అయిన దారిలోకి తెచ్చుకుంటాడని ఇతనిపై ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు లేని అధికారం ఈ థర్డ్ పార్టీ ఉద్యోగికి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలుగా తిష్ట వేసి పాతుకుపోయిన ఈ బాగోతం బయటికి రావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ చాలామందిని మానసికంగా ఇబ్బంది పెట్టడమే కాకుండా తాను చెప్పింది వేదం అన్న విధంగా వ్యవహరించడంపై కూడా విచారణ చేపట్టి తక్షణమే విధుల నుండి తొలగించాలని, పిఓ విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు.

Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad500013.Published at H. No. 63569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com